తెలుగు దినపత్రిక
# సిరి
People's Voice వార్త పత్రిక
RNI TG TEL/ 26/A0381
26-06-2026
శుక్రవారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 138
PUBLISHED FROM HYDERABAD పేజీలు-8 వెల:రూ.4 /–

తెలుగు దినపత్రిక
www.siridaily.com
సిరి
People's Voice వార్తపత్రిక
RNI:TGTEL/26/A0381
siridailynews@gmail.com
/siridailynews
@siridailynews
epaper.siridaily.com
విలేకరులు కావలెను
ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.
99897 78881, 7702344303, 9440451575

# ఒకే నోటిఫికేషన్.. రెండు పెన్షన్లు..!

## రేవంత్ సర్కార్ తీరుపై ఉద్యోగుల తీవ్ర ఆగ్రహం




- రాష్ట్రం విడిపోతే ఒకరికి పాత పెన్షన్.. ఇంకొకరికి సీపీఎస్ పెన్షనా?
- ఏపీలో 'ఓపీఎస్' సంబరాలు.. తెలంగాణలో మాత్రం అన్యాయం
- ఎన్నికల హామీని నిలబెట్టుకున్న ఏపీ సీఎం చంద్రబాబు
- తెలంగాణ ఉద్యోగులకు మోకాలడ్డుతున్న రేవంత్ రెడ్డి
- తీర్పును అమలు చేయకుండా సుప్రీంకోర్టులో ఎస్ఎల్పీ వేసిన వైనం
- 2003 నోటిఫికేషన్ ఉద్యోగులపై ప్రభుత్వానికి ఎందుకింత కక్ష?
- ప్రభుత్వాల లేట్ పోస్టింగుల పాపానికి బలైపోతున్న 11 వేల మంది ఫ్యామిలీలు

**తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఒకే నోటిఫికేషన్ ద్వారా ఒకేసారి ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు.. రాష్ట్రం విడిపోయాక ఒకరికి న్యాయం, ఇంకొకరికి ఘోర అన్యాయం జరుగుతోంది. నియామక ప్రక్రియలో ఆనాడు ప్రభుత్వం చేసిన జాప్యానికి నేడు వేలాది మంది ఉద్యోగులు దశాబ్దాలుగా మానసిక, ఆర్థిక క్షోభ అనుభవించాల్సి వస్తోంది. ఉమ్మడి ఏపీలో 2003లో విడుదలైన నోటిఫికేషన్ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులు, పోలీసులు, జ్యుడీషియరీ విభాగాలతో పాటు పలు శాఖల ఉద్యోగులకు ఆంధ్రప్రదేశ్‌లో పాత పెన్షన్, తెలంగాణలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ అమలు కానుండటం తీవ్ర కలకలం రేపుతోంది. ఏపీ ప్రభుత్వం తమ ఉద్యోగుల పట్ల మానవతా దృక్పథంతో చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంటే.. తెలంగాణ ప్రభుత్వం మాత్రం ఇక్కడి 11 వేల మంది ఉద్యోగుల ఆశలపై నీళ్లు చల్లుతూ కోర్టు మెట్లు ఎక్కడంపై తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి.

**మాటిచ్చి నిలబెట్టుకున్న చంద్రబాబు..**

2003లో వెలువడిన వివిధ నోటిఫికేషన్ల ద్వారా ఎంపికై, ప్రస్తుతం సీపీఎస్ పరిధిలో నలిగిపోతున్న ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ఎన్నికల సమయంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఏపీ కేబినెట్ బుధవారం దీనికి అధికారికంగా ఆమోద ముద్ర వేసింది. దీంతో ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న 10,715 మంది ఉద్యోగుల

మిగతా 2వ పేజీలో..

## పాతబస్తీలో టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ ఆకస్మిక తనిఖీ..



- మొహర్రం విద్యుత్ ఏర్పాట్లపై సమీక్ష
- గుల్జార్ హౌస్ నుంచి చార్మినార్ వరకు పర్యటించిన జితేష్ వి. పాటిల్
- విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఫీడర్ల పనితీరు పరిశీలన.
- మొహర్రం ఊరేగింపునకు అంతరాయం లేకుండా చర్యలు

2




## నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ భద్రతా వారోత్సవాలు

3

- జూన్ 26 నుంచి జూలై 2 వరకు అవగాహన కార్యక్రమాలు
- చిన్నపాటి నిర్లక్ష్యమే ప్రాణాంతకం..
- నాణ్యమైన పరికరాలనే వాడాలన్న సీఈఐజీ నందకుమార్
- ఇళ్లు, అపార్ట్‌మెంట్లు, పరిశ్రమల్లో భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి
- ఎంసీబీ, ఆర్‌సీబీ, ఎర్తింగ్ తప్పనిసరిగా ఉండాలని సూచన

## ప్రభుత్వ ఉద్యోగులకు రూ.1.25 కోట్ల ఉచిత ప్రమాద బీమా



- కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ సిబ్బందికి వర్తింపు
- దేశ చరిత్రలోనే తొలిసారి
- ఒకటో తేదీనే జీతాలు
- త్వరలోనే 'క్యాష్‌లెస్' హెల్త్ కార్డ్స్
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

2

## నేటినుండి రెండ్రోజుల పాటు ఈపీఎఫ్ సేవలు బంద్!

- ఉమాంగ్ యాప్ లో మెయింటన్స్
- ప్రకటన విడుదల చేసిన ఆ శాఖ !

**న్యూఢిల్లీ, సిరి న్యూస్:**

దేశ వ్యాప్తంగా నేటి నుండి రెండ్రోజుల పాటు ఈపిఎఫ్ సేవలకు అంతరాయం కలగనుందని ప్రోవిడెంట్ ఫండ్ విభాగం ఒక ప్రకటనలో తెలిపింది. దింతో 26 నుండి 28 తేదీల మధ్య ఈపిఎఫ్ విభాగానికి చెందిన ఉద్యోగుల దరఖాస్తుల పరిశీలన, ఋణ మంజూరు తదితర సేవలు నిలిచిపోనున్నాయ్. ఉమాంగ్ యాప్ లో సాంకేతిక పరమైన మెయింటనెన్స్ ఉండటం వల్ల సేవలకు అంతరాయం ఏర్పడుతుందని ఆ శాఖ తెలిపింది.

## స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో మరోసారి అగ్నిప్రమాదం



- మొదటి అంతస్తులో చెలరేగిన మంటలు
- దట్టమైన పొగతో భయాందోళనకు గురైన వ్యాపారులు
- మంటల అదుపునకు అగ్నిమాపక సిబ్బంది తీవ్ర శ్రమ

3



## ట్రిపుల్ తలాక్ ఉండాల్సిందే

- బహుభార్యత్వం కూడా సమర్థనీయమే
- మహారాష్ట్ర అసెంబ్లీలో ఎన్‌సిపి ఎమ్మెల్యే సనా మాలిక్ వ్యాఖ్యలు
- తిప్పికొట్టిన బిజెపి ఎమ్మెల్యేలు
- పాక్‌కు వెళ్లాలని హితవు

2




3

## ఖైరతాబాద్ మహా గణపతి ఉత్సవాలకు అంకురార్పణ

- ఈ ఏడాది 'పంచముఖ సంకటహర మహాగణపతి'

## కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి



- హిట్లర్ పాలనలో రియల్ ఎస్టేట్ ధమాల్
- లక్షల మంది పొట్టగొట్టిన రేవంత్
- కేసీఆర్ పాలనలో ఈ ప్రాంతానికి పరిశ్రమలు తెచ్చాం
- బీఆర్ఎస్ చేవెళ్ల సర్వసభ్య సమావేశంలో కేటీఆర్

**చేవెళ్ల, జూన్ 25 , సిరి న్యూస్ :**

కాంగ్రెస్ పరిపాలనా కాలం సగం అయిపోయింది.. రెండున్నరేళ్లకే రియల్ ఎస్టేట్‌ను సీఎం రేవంత్‌రెడ్డి సంక్షోభంలోకి నెట్టి లక్షల మంది ఉపాధి పోగొట్టిండు అని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. చేవెళ్లలో బుధవారం నిర్వహించిన నియోజకవర్గస్థాయి 'సర' శిక్షణ, బీఆర్ఎస్ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఒకప్పుడు వెనకబడిన చేవెళ్ల ప్రాంతానికి కేసీఆర్ హయాంలో, గత ప్రభుత్వం ఆధ్వర్యంలో అనేక పరిశ్రమలు తీసుకొచ్చామని, చందన్వెల్లి, సీతారాంపూర్‌లో

మిగతా 2వ పేజీలో..

## ప్రజల ప్రాణాలతో చెలగాటం..



- ఎలుకల మధ్య తయారైన ఫుడ్..
- కుళ్లిన బిర్యానీ, కూరగాయలు..
- ఫుడ్ సేఫ్టీ అధికారుల మెరుపు దాడి

3

## డిజిటల్ అరెస్ట్ ముఠాలపై సీబీఐ మెరుపుదాడులు

- దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాల్లో 80 ప్రాంతాల్లో సోదాలు
- 200కు పైగా కేసులతో సంబంధాలపై దర్యాప్తు
- రూ.2 కోట్ల అక్రమ లావాదేవీల గుట్టురట్టు
- చెన్నై, కోల్‌కతాకు చెందిన ఇద్దరి అరెస్ట్

2







## తహశీల్దార్ సుచరిత అక్రమాస్తుల గుట్టురట్టు

- రూ.5.5 కోట్లకు పైగా ఆస్తులు గుర్తింపు
- మరోసారి సోదాలు నిర్వహించిన ఏసీబీ
- నగదు, బంగారం, వజ్రాభరణాలు స్వాధీనం

2



## కొడుకులతో కలిసి స్కెచ్..!

- ఏటీఎం వ్యాన్ నగదు చోరీ కేసులో సంచలన నిజాలు
- ఏటీఎం క్యాష్ చోరీలో డ్రైవర్ హస్తం
- కన్న కొడుకులతో కలిసి రూ.17 లక్షల అపహరణ
- ముందుగానే పక్కా ప్రణాళిక సిద్ధం చేసిన నిందితుడు
- సీసీటీవీ ఫుటేజ్‌తో వెలుగులోకి వచ్చిన నిజాలు

3


## ప్రైవేట్ కాలేజీలకు తాత్కాలిక ఊరట

- జీవో 9పై హైకోర్టు స్టే
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన న్యాయస్థానం
- ఆగస్టు 15లోపు బకాయిల చెల్లింపు చేస్తామని ప్రభుత్వ హామీ

**హైదరాబాద్, జూన్ 25 , సిరి న్యూస్:**

ప్రైవేట్ కాలేజీల్లో ఫీజుల వసూళ్లకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9లోని కొన్ని మార్గదర్శకాలపై హైకోర్టు తాత్కాలిక స్టే విధించింది. ఈ అంశంపై విచారణ

మిగతా 3వ పేజీలో..



# తహశీల్దార్ సుచరిత అక్రమాస్తుల గుట్టురట్టు

**హైదరాబాద్, జూన్ 25 , సిరి న్యూస్:**

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో శామీర్‌పేట సస్పెండ్ తహశీల్దార్ సుచరిత నివాసంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు మరోసారి సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భారీ మొత్తంలో అక్రమ ఆస్తులు కూడబెట్టినట్లు గుర్తించారు. ఇప్పటికే లంచం కేసులో అరెస్టై రిమాండ్‌లో ఉన్న సుచరితకు సంబంధించిన అదనపు ఆస్తుల వివరాలను అధికారులు వెలికితీశారు.

స్థానిక రైతులకు చెందిన 30 ఎకరాల భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చేందుకు రూ.30 లక్షలు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో బాధిత రైతులు ఏసీబీని ఆశ్రయించారు. అధికారులు పన్నిన ఉచ్చులో తొలి విడతగా రూ.2 లక్షల లంచాన్ని ప్రైవేట్ డ్రైవర్ ద్వారా స్వీకరిస్తుండగా సుచరిత పట్టుబడ్డారు. అనంతరం ఆమెపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. తాజాగా గురువారం నిర్వహించిన సోదాల్లో సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం దామరకుంట గ్రామంలో 2 ఎకరాల 17 గుంటల వ్యవసాయ భూమి ఉన్నట్లు గుర్తించారు. అలాగే హైదరాబాద్‌లో మూడు ఫ్లాట్లు, కీసర, ఖానామెట్ గ్రామాల్లో రెండు ఓపెన్ ప్లాట్లు ఉన్నట్లు వెల్లడైంది. సోదాల్లో రూ.12 లక్షల నగదు, బ్యాంకు ఖాతాల్లో రూ.38 లక్షల నిల్వలు బయటపడ్డాయి. దాదాపు రూ.1.20 కోట్ల విలువైన బంగారు, వజ్రాభరణాలతో పాటు ఒక వోక్స్‌వ్యాగన్ కారు, ఒక హ్యుందాయ్ క్రెటా కారు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీటికి సంబంధించిన కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. డాక్యుమెంట్ల ఆధారంగా ఇప్పటివరకు గుర్తించిన ఆస్తుల విలువ రూ.5.5 కోట్లకు పైగా ఉందని ఏసీబీ అధికారులు తెలిపారు. అయితే ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం ఈ ఆస్తుల ధరలు మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని భావిస్తున్నారు. సుచరితకు సంబంధించిన మరికొన్ని ఆస్తుల వివరాలపై విచారణ, ధ్రువీకరణ ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు.

# కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

మొదటిపేజీ తరువాయి

పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేశామని, మైక్రోసాఫ్ట్, అమెజాన్, వెల్‌స్పన్ వంటి కంపెనీలను తీసుకొచ్చి వేలాదిమందికి ఉపాధి అందించామని వివరించారు. హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకున్న రేవంత్ రెడ్డి లాంటి దుర్మార్గుని పాలనలో వేలాదిమంది ఇండ్లను కూలగొడుతున్నారన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి అనేక హామీలు ఇచ్చి మోసం చేశారని, వాటిని గుర్తుంచుకొని సరైన సమయంలో గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రైతు బంధు ఆపేసిన రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో రైతు బంధు ఆపడానికి దివానగాళ్లమా? దిమాగ్ లేదా మాకు? అని అన్నాడు.. మరి ఈరోజు తెలివి లేకనే రైతు బంధు ఆపిండా అని ప్రశ్నించారు. రైతు బంధు బంద్ అయింది.. రాహుల్ బంధు ప్రారంభమైంది అని విమర్శించారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల గురించి చెప్పి తన తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. గత ప్రభుత్వంలో చేసిన ప్రతి ఒక్క రూపాయి అప్పు అభివృద్ధి, సంక్షేమానికి ఖర్చు చేశామంటూ మరి రేవంత్ రెడ్డి చేసిన రూ.4 లక్షల కోట్ల అప్పుతో ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. ఇక్కడి డబ్బుల కట్టలతో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు ఢిల్లీకి వరుస కట్టిర్రు.. తెలంగాణలో బ్రహ్మాండంగా ఆర్‌ఆర్ టాక్స్ కొనసాగుతున్నదన్నారు. చేవెళ్ల వేదిక మీదుగా ఎస్సీ, ఎస్టీ సోదరులకు డిక్లరేషన్ పేరుతో అనేక హామీలు ఇచ్చిర్రు.. దళిత బంధు ద్వారా రూ.12 లక్షలు ఇస్తామన్నారు.. ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు, ఇల్లు లేకపోతే జాగతోపాటు ఇల్లు కట్టుకోవడానికి డబ్బులు ఇస్తామన్నారు.. అని కేటీఆర్ గుర్తు చేస్తూ వాటిని అమలు చేయకుండా అందరినీ మోసం చేశారని ఆరోపించారు. అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని చెప్పి ఉన్న అసైన్డ్ భూములను దళిత, గిరిజనుల నుంచి కాంగ్రెస్ గుంజుకుంటోందన్నారు. ఇన్ని అరాచకాలు, అక్రమాలు, అవినీతిని చూశాక ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పోవాలి.. కేసీఆర్ రావాలి అంటున్నారని చెప్పారు. ఖచ్చితంగా కేసీఆర్‌ని మరోసారి ముఖ్యమంత్రిని చేసి రాష్ట్రానికి అభివృద్ధిని, సంక్షేమాన్ని అందించాలంటే కార్యకర్తలంతా కష్టపడాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం పార్టీ సభ్యత్వ నమోదు, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) కార్యక్రమాలతోనే ఆ దిశగా మన పనిని ప్రారంభించాలన్నారు. వచ్చే అయిదేళ్లలో పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత తాను తీసుకుంటానని, ఖచ్చితంగా ప్రతి ఒక్కరికీ వ్యక్తిగతంగా, రాజకీయంగా అన్ని అవకాశాలు వచ్చేలా హామీ ఇస్తున్నానని కేటీఆర్ స్పష్టం చేశారు. సమావేశంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, పట్లొల్లా కార్తీక్ రెడ్డి, షాబాద్ మాజీ జెడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి, చేవెళ్ల సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి రాంబాబు యాదవ్, నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ తలాక్ ఉండాల్సిందే

**ముంబై, జూన్ 25 , సిరి న్యూస్ :**



మహారాష్ట్ర రాజకీయాల్లో యూనిఫామ్ సివిల్ కోడ్, ట్రిపుల్ తలాక్ అంశాలపై కొత్త వివాదం చెలరేగింది. ఎన్‌సీపీ అజిత్ పవార్ వర్గం ఎమ్మెల్యే సనా మాలిక్ అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. అలాగే ఆమె వ్యాఖ్యలపై తీవ్ర నిరసనలు కూడా వస్తున్నాయి. మహారాష్ట్ర అసెంబ్లీలో ఎమ్మెల్యే సానా మాలిక్ చేసిన ప్రకటన కలకలం రేపింది. భారత్ లో ఖురాన్ ఆధారిత చట్టాలను అమలు చేయాలని, ట్రిపుల్ తలాక్‌ను సమర్థించాలని మాలిక్ డిమాండ్ చేశారు. పాకిస్తాన్, ఖురాన్, ముస్లిం వ్యక్తిగత చట్టాలను ఉటంకిస్తూ, భారతదేశంలో ఇస్లామిక్ చట్టాన్ని అమలు చేయాలని ఎన్‌సీపీ ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. పాకిస్తాన్ లాగే, భారత్ కూడా ఇస్లామిక్ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని ఆమె తెలిపారు. ట్రిపుల్ తలాక్‌ను సమర్థిస్తూ సనా మాలిక్.. విడాకులలో వివిధ రూపాలు ఉన్నాయి. తలాక్‌ఎహసన్, తలాక్‌ఎఅహ్సన్, తలాక్ ఎబిద్దత్ అనే మూడు రకాల విడాకులు ఉన్నాయి. ట్రిపుల్ తలాక్‌కు సంబంధించి ఆమోదించిన చట్టం, అప్పటికే ఆచరణలో విస్తృతంగా అమలులో లేని ఒక వ్యవస్థపై ఆధారపడి ఉంది. దాని ప్రస్తావన ఎక్కడా లేదు. ఆ తర్వాత బహుభార్యత్వం గురించి మాట్లాడుతూ, బహుభార్యత్వం కేవలం ఒక మతంలోనే కాకుండా, ప్రతి మతంలోనూ ప్రబలంగా ఉంది. ముస్లింలలో బహుభార్యత్వం గురించి బోధిస్తారు. దానిని పాటించాలి. దీని కోసం ఒక చట్టాన్ని రూపొందించాలని అన్నారు. తన వ్యాఖ్యలకు సంబంధించి సనా మాలిక్ సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో ఒక వీడియోను పంచుకున్నారు. ట్రిపుల్ తలాక్ చట్టం అమలుపై అసెంబ్లీలో తన అభిప్రాయాన్ని వెల్లడించానని, రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా అన్ని మతాలకు సమానంగా వర్తించే చట్టాలు ఉండాలని తాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే, ఈ అంశంపై జరిగిన చర్చలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి యోగేష్ కదమ్ స్పందించారని, చట్టాలు అమల్లోకి వచ్చిన తర్వాత అవి అన్ని మతాలకు వర్తిస్తాయని చెప్పినట్లు వెల్లడించారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నాయకులు సనా మాలిక్ పై విమర్శలు గుప్పించారు. మహారాష్ట్ర మంత్రి, బీజేపీ ఎమ్మెల్యే నితేష్ రాణెళి మాట్లాడుతూ ట్రిపుల్ తలాక్ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఒక నిర్ణయం తీసుకున్నప్పటికీ, అసెంబ్లీలోని కొందరు ఖురాన్, ముస్లిం గ్రంథాలను ఉటంకిస్తూ యూనిఫామ్ సివిల్ కోడ్ (యూసీసీ)ని ఇప్పటికీ వ్యతిరేకిస్తున్నారని అన్నారు. యూసీసీ గురించి రాజ్యాంగంలో ప్రస్తావించారని, ఎవరైనా దేశ చట్టాలను, రాజ్యాంగాన్ని పాటించకూడదనుకుంటే, వారు తమ పదవికి రాజీనామా చేసి పాకిస్తాన్‌కు వెళ్ళిపోవాలి అని సూచించారు.

# ఒకే నోటిఫికేషన్.. రెండు పెన్షన్లు..!

మొదటిపేజీ తరువాయి




తెరపడింది. ఈ నిర్ణయం వల్ల ప్రభుత్వానికి ఒక్కో ఉద్యోగిపై రూ. 3 కోట్ల 15 లక్షల వరకు అదనపు భారం పడుతున్నప్పటికీ.. ఉద్యోగ కుటుంబాల సామాజిక భద్రతను దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం ఈ సాహసోపేత నిర్ణయం తీసుకోవడంతో ఏపీవ్యాప్తంగా ఉద్యోగులు సంబరాలు చేసుకుంటున్నారు.

**అసలు వివాదం ఎక్కడ మొదలైందంటే..?**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2003 సంవత్సరంలో డీఎస్సీ సహా వివిధ శాఖల్లో మొత్తం 21,715 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. ఇందులో తెలంగాణ ప్రాంతానికి సంబంధించి 7,200 మంది ఉపాధ్యాయులు, 1,200 మంది జ్యుడీషియరీ సిబ్బంది, 800 మంది పోలీసులతో పాటు పలు విభాగాల్లో కలిపి మొత్తం 11 వేల మంది ఎంపికయ్యారు. పరీక్షలు పూర్తయి ఫలితాలు వచ్చినప్పటికీ.. పరిపాలనా లోపాలు, నాటి ప్రభుత్వాల ఉద్దేశపూర్వక జాప్యం వల్ల వీరికి పోస్టింగులు ఇవ్వడం ఆలస్యమైంది. ఈ లోపు 2004 సెప్టెంబర్ నుండి ప్రభుత్వం నిర్బంధంగా సీపీఎస్ విధానాన్ని తెచ్చింది. ఫలితంగా 2004 సెప్టెంబర్ తర్వాత జాయిన్ అయ్యారనే నెపంతో వీరికి పాత పెన్షన్ నిరాకరించారు. అయితే, కేంద్ర ప్రభుత్వ మెమోల ప్రకారం 'నోటిఫికేషన్ తేదీ'నే ప్రామాణికంగా తీసుకోవాలని ఉద్యోగులు పోరాటం ప్రారంభించారు.

**తెలంగాణ ఉద్యోగులపై ఎందుకింత కక్ష?**

ఆర్థిక భారం పడుతుందనే ఒకే ఒక్క కారణంతో తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగుల పట్ల కఠినంగా వ్యవహరిస్తోందనే ఆరోపణలు వస్తున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కానీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కానీ తమ మొర ఆలకించకపోవడంతో తెలంగాణ ఉద్యోగులు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. సుదీర్ఘ విచారణ అనంతరం తెలంగాణ హైకోర్టు ఉద్యోగుల పక్షాన నిలిచి, 2003 నోటిఫికేషన్ ద్వారా వచ్చిన వారందరికీ ఓపీఎస్ ఆప్షన్ ఇవ్వాలని స్పష్టమైన తీర్పునిచ్చింది. ఈ తీర్పును అమలు చేసి ఉద్యోగులను ఆదుకోవాల్సిన రేవంత్ సర్కార్.. హైకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్పీ) దాఖలు చేసి స్టే తెచ్చే ప్రయత్నం చేయడం ఉద్యోగ లోకాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.

**ఎన్నికల హామీని రేవంత్ రెడ్డి మరుస్తారా..?**

తెలంగాణ ప్రభుత్వ చట్టపరమైన కొర్రీలు, ఈ ఎస్ఎల్పీ దాఖలు చేయడం దేనికి తార్కాణమని ఉద్యోగ సంఘాలు నిలదీస్తున్నాయి. పక్క రాష్ట్రంలో మానవీయ కోణంలో ఆలోచించి ఓపీఎస్ ఇస్తుంటే.. తెలంగాణలో మాత్రం కోర్టు తీర్పులు ఉన్నా సరే, కాలయాపన చేస్తూ ఉద్యోగులను మానసిక క్షోభకు గురిచేస్తున్నారు. ఒకే నోటిఫికేషన్ ఉద్యోగులు రాష్ట్రం విడిపోయినంత మాత్రాన రెండు వేర్వేరు పెన్షన్ల పరిధిలోకి రావడం ముమ్మాటికీ వివక్షేనని మండిపడుతున్నారు. ఎన్నికల సమయంలో సీపీఎస్ రద్దు చేస్తామని పెద్ద ఎత్తున హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు న్యాయంగా దక్కాల్సిన పాత పెన్షన్ విషయంలోనే సుప్రీంకోర్టుకు వెళ్లి అడ్డంకులు సృష్టిస్తుంటే, ఇక అసలు సీపీఎస్ రద్దు హామీని ఎప్పటికి నిలబెట్టుకుంటారని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న తెలంగాణ సర్కార్ సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలని, ఏపీ తరహాలోనే 2003 నోటిఫికేషన్ బాధితులకు ఓపీఎస్ వర్తింపజేయాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

# డిజిటల్ అరెస్ట్ ముఠాలపై సీబీఐ మెరుపుదాడులు

**న్యూఢిల్లీ, జూన్ 25 , సిరి న్యూస్:**

దేశవ్యాప్తంగా పెరుగుతున్న డిజిటల్ అరెస్ట్ మోసాలపై సీబీఐ భారీ స్థాయిలో చర్యలు చేపట్టింది. ఈ తరహా సైబర్ నేరాల వెనుక ఉన్న నెట్‌వర్క్‌ను ఛేదించే లక్ష్యంతో గురువారం దేశంలోని 16 రాష్ట్రాల్లో 80 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. సుప్రీంకోర్టు అధికారిక వెబ్‌సైట్‌ను పోలి ఉన్న నకిలీ వెబ్‌సైట్‌ను గుర్తించిన నేపథ్యంలో ఈ ఆపరేషన్ చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఢిల్లీ, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, గుజరాత్, పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, అస్సాం, పశ్చిమ బెంగాల్, మణిపూర్, ఒడిశా రాష్ట్రాల్లో ఈ దాడులు కొనసాగాయి. డిజిటల్ అరెస్ట్ పేరుతో ప్రజలను మోసం చేస్తున్న ముఠాల కార్యకలాపాలపై కీలక సమాచారం సేకరించిన తర్వాత ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.

**భారీ నెట్‌వర్క్‌పై దర్యాప్తు**

200కు పైగా డిజిటల్ అరెస్ట్ కేసులతో సంబంధం ఉన్న ఒక పెద్ద నేరపూరిత నెట్‌వర్క్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ సోదాలు నిర్వహించినట్లు సీబీఐ తెలిపింది. నకిలీ సంస్థలను ఏర్పాటు చేసి సైబర్ నేరాలకు సహకరిస్తూ, అక్రమ సొమ్మును వివిధ బ్యాంకు ఖాతాల ద్వారా తరలిస్తున్న వ్యవస్థను గుర్తించినట్లు వెల్లడించింది. దర్యాప్తులో భాగంగా చెన్నైకి చెందిన బి.నరేష్, కోల్‌కతాకు చెందిన సంజీవ్ సాహాలను అరెస్ట్ చేశారు. నకిలీ కంపెనీల ద్వారా సైబర్ నేరగాళ్లకు సహకరించడం, మ్యూల్ ఖాతాల ద్వారా అక్రమ నగదు లావాదేవీలు నిర్వహించడం వంటి ఆరోపణలు వారిపై ఉన్నట్లు అధికారులు తెలిపారు.

**భారీగా స్వాధీనం**

సోదాల సమయంలో నేరాలకు సంబంధించిన కీలక పత్రాలు, కంప్యూటర్లు, మొబైల్ ఫోన్లు, డిజిటల్ పరికరాలు, బ్యాంకు లావాదేవీల రికార్డులను సీబీఐ స్వాధీనం చేసుకుంది. వీటిని ఫోరెన్సిక్ విశ్లేషణ కోసం ప్రయోగశాలలకు పంపించినట్లు వెల్లడించింది. ఈ ముఠా దాదాపు రూ.2 కోట్ల అక్రమ లావాదేవీలను నిర్వహించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలినట్లు అధికారులు పేర్కొన్నారు. మరిన్ని ఆర్థిక లావాదేవీల వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు.

**విదేశీ పౌరులకూ మోసాలు**

ఈ నెట్‌వర్క్ కార్యకలాపాలు కేవలం భారతదేశానికే పరిమితం కాలేదని దర్యాప్తులో తేలినట్లు సమాచారం. పలు దేశాలకు చెందిన పౌరులు కూడా ఈ మోసాల బారిన పడినట్లు గుర్తించిన సీబీఐ, అంతర్జాతీయ దర్యాప్తు సంస్థలతో సమాచారాన్ని పంచుకుంటోంది. డిజిటల్ అరెస్ట్ పేరుతో ప్రజలను భయపెట్టి డబ్బులు వసూలు చేసే ముఠాలపై దర్యాప్తు మరింత విస్తరించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కేసులో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు.

# ఏం సాధించావని సువర్ణాధ్యాయం?

- **రేవంత్ వ్యాఖ్యలపై బీఆరఎస్ నేత హరీశ్ రావు ధ్వజం**

**హైదరాబాద్, జూన్ 25 , సిరి న్యూస్ :**

తుంగభద్ర డ్యామ్ గేట్లు మార్చినందుకు సంబురాలు చేసుకోవడం పక్కనపెట్టి కృష్ణా జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన న్యాయమైన వాటా గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని బీఆరఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు నిలదీశారు. ఆర్డీఎస్ నీటి వాటా విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై రేవంత్ రెడ్డి ఏదైనా స్పష్టమైన హామీ సాధించారా.. ఆంధ్రా వైపు ఉన్న ఆర్డీఎస్ తూములను శాశ్వతంగా మూసివేసేలా ఆర్డీఎస్ ఆనకట్టకు మరమ్మతులు చేసేలా ఏపీ ప్రభుత్వాన్ని ఒప్పించారా అని ప్రశ్నించారు. కర్ణాటక పరిధిలో ఉన్న ఆర్డీఎస్ కాల్వకు తక్షణమే మరమ్మతులు చేసి క్రమం తప్పకుండా నిర్వహించేలా ఆ రాష్ట్రం నుంచి హామీ తీసుకున్నారా అని అడిగారు. ఈ పనులు జరగకపోవడం వల్లే ఆర్డీఎస్ కింద తెలంగాణకు దక్కాల్సిన నీటి వాటా ప్రతిసారీ కోల్పోవాల్సి వస్తోందన్నారు. కేవలం తుంగభద్ర డ్యామ్ గేట్లు మార్చినంత మాత్రాన తెలంగాణకు రావాల్సిన 15.90 టీఎంసీల నీరు ఎలా వస్తుందో రేవంత్ రెడ్డి చెప్పాలన్నారు. గత 75 ఏళ్లుగా పాత గేట్లు పనిచేస్తూనే ఉన్నాయి. అయినా ఆర్డీఎస్ ద్వారా తెలంగాణకు ఏనాడూ 5 టీఎంసీలకు మించి నీళ్లు రాలేదు. తుంగభద్ర డ్యామ్ గేట్లు మార్చడానికీ తెలంగాణకు దక్కాల్సిన 15.90 టీఎంసీల నీటి వాటాకు ఎలాంటి సంబంధం లేదు అని హరీష్‌రావు స్పష్టం చేశారు. మరి ఈ కీలకమైన విషయంపై రేవంత్ రెడ్డి సాధించిన హామీ ఏమిటన్నారు. 'సిస్టమ్ లాసెస' అనే వాదనను రేవంత్ రెడ్డి ఎందుకు అంగీకరించారని అడిగారు. కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్ అవార్డులో ఈ వాదనకు అసలు గుర్తింపే లేదని, ట్రైబ్యునల్ అవార్డు పరిధిలో లేని ఈ వాదనను అడ్డుపెట్టుకుని తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాను తగ్గించడానికి వీల్లేదని ఆయన అన్నారు. కృష్ణా జలాలను పరిమితికి మించి ఏపీ వాడుకుంటున్న తీరును రేవంత్ రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదన్నారు. కేసీ కెనాల్ కోసం సుంకేసుల వద్ద ఆంధ్రా ప్రభుత్వం ఏకంగా 39 టీఎంసీల నీటిని వాడుకుంటోంది.. దీనికితోడు, కర్ణాటకతో కుమ్మక్కై కేసీ కెనాల్‌కు వెళ్లాల్సిన దాదాపు 10 టీఎంసీల నదీ జలాలను ఆర్‌బీహెచ్‌ఎల్‌సీ, ఆర్‌బీఎల్‌ఎల్‌సీలకు మళ్లిస్తోంది..



# పాతబస్తీలో టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ ఆకస్మిక తనిఖీ..

**తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:**

పాతబస్తీలోలోని పలు ప్రాంతాలను టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి పాటిల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను అయన పర్యవేక్షించారు.శుక్రవారం నిర్వహించనున్న మొహర్రం ఊరేగింపుల సందర్భంగా ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు చేపట్టిన ఏర్పాట్లను ఆయన స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**కాలినడకన పర్యటన**

పాతబస్తీకి ఆకస్మిక పర్యటనకు వచ్చిన సీఎండీ గుల్జార్ హౌస్ నుంచి చార్మినార్ వరకు కాలినడకన పర్యటిస్తూ ఊరేగింపు మార్గాల్లోని విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఫీడర్లు, జంక్షన్ బాక్సులు మరియు ఇతర విద్యుత్ మౌలిక సదుపాయాలను పరిశీలించారు. భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక మరమ్మతు బృందాలు, వాహనాలు మరియు అవసరమైన సామగ్రిని సిద్ధంగా ఉంచాలని సూచించారు. మొహర్రం ఊరేగింపు మరియు ప్రజల రద్దీని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విద్యుత్ స్తంభాలు, తీగలు, జంక్షన్ బాక్సుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అవసరమైన చోట్ల బ్యాకప్ సదుపాయాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. అలాగే పోలీసు, రెవెన్యూ, జీహెచ్ఎంసీ మరియు ఇతర శాఖలతో సమన్వయంగా పనిచేస్తూ మొహర్రం కార్యక్రమాలు సజావుగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

**ప్రజలకు సూచనలు**

విద్యుత్ స్తంభాలు, తీగలు, ట్రాన్స్‌ఫార్మర్ల సమీపంలో గుంపులుగా ఉండకుండని, ఊరేగింపుల సమయంలో పొడవైన జెండాలు, ఇనుప వస్తువులు లేదా ఇతర సామగ్రి విద్యుత్ తీగలకు తగలకుండా జాగ్రత్త వహించాలని కోరారు. ఎక్కడైనా తెగిపోయిన విద్యుత్ తీగలు కనిపిస్తే వాటికి దూరంగా ఉండి వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలన్నారు. మొహర్రం సందర్భంగా హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు విద్యుత్ శాఖ పూర్తిస్థాయిలో అప్రమత్తంగా పని చేస్తోందని సీఎండీ రీ జితేష్ వి. పాటిల్ తెలిపారు.అయన వెంట డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎన్. నరసింహులు,చీఫ్ ఇంజనీర్ (మెట్రో జోన్) బిక్షపతి గారు, సూపరింటెండింగ్ ఇంజనీర్ (సౌత్) శ్రీనివాస్ , ఏడీఈలు, ఏఈలు మరియు విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు రూ.1.25 కోట్ల ఉచిత ప్రమాద బీమా

**హైదరాబాద్, జూన్ 25 , సిరి న్యూస్**

రాష్ట్రంలోని లక్షలాదిమంది ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాల్లో భద్రత, భరోసా కల్పించేందుకు ప్రజా ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని క్యాబినెట్ ఉద్యోగుల సంక్షేమం కోసం దేశ చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా సరికొత్త ఉచిత బీమా పథకాన్ని ఆమోదించిందని వెల్లడించారు. ఈ పథకం ద్వారా అటు ప్రభుత్వంపై కానీ, ఇటు ఉద్యోగులపై కానీ ఒక్క రూపాయి కూడా అదనపు భారం పడకుండా బ్యాంకులతో మాట్లాడి ఈ భారీ బీమా రక్షణను కల్పిస్తున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్ర ఉద్యోగులకు బీమా రక్షణ కల్పించేందుకు వివిధ బ్యాంకులతో ప్రభుత్వం ఒప్పందం (ఎంవోయూ) దుర్చుకున్నది. ఈ సందర్భంగా రవీంద్ర భారతిలో గురువారంజరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ పథకం ద్వారా సాధారణ ప్రమాదాల్లో మరణిస్తే రూ. కోటి 25 లక్షలు, అదే విమాన ప్రమాదం జరిగితే రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్ల వరకు బీమా పరిహారం అందుతుందని భట్టి వివరించారు. 18 నుంచి 60 సంవత్సరాల వయస్సు గల ఉద్యోగులకు రూ. 10 లక్షల జీవిత బీమా రక్షణ ఉంటుందన్నారు. ప్రమాదవశాత్తూ శాశ్వత సంపూర్ణ వైకల్యం లేదా పాక్షిక వైకల్యం సంభవించినా ఈ పథకం ద్వారా ఉద్యోగులకు ఆర్థిక అండ లభిస్తుందన్నారు. కేవలం రెగ్యులర్ ఉద్యోగులకే కాక నెలనెలా ప్రభుత్వ రికార్డుల ద్వారా జీతం పొందే కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్, ఇతర తాత్కాలిక ఉద్యోగులందరికీ ఈ పథకాన్ని వర్తింపజేస్తున్నట్లు డిప్యూటీ సీఎం ప్రకటించారు. తమ కుటుంబంలో సంపాదించే వ్యక్తికి ఏదైనా ఆపద వస్తే ఆ కుటుంబం రాత్రికి రాత్రే రోడ్డున పడే పరిస్థితి ఉండకూడదు. ఉద్యోగులు కేవలం జీతగాళ్లు కాదు, వారి కుటుంబాలకు ఈ ప్రభుత్వం ఒక పెద్ద దిక్కుగా ఉంటుందని నమ్మకం కలిగించడమే మా లక్ష్యమని భట్టి విక్రమార్క చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో జీతాలు 15 లేదా 20వ తేదీ వరకు రాకపోవడం వల్ల ఉద్యోగులు పడిన ఇబ్బందులను భట్టి విక్రమార్క గుర్తుచేశారు. ప్రస్తుత కాలంలో ఇళ్లు, వాహనాలు, పిల్లల చదువుల కోసం ప్రతి ఒక్కరూ బ్యాంక్ ఇన్‌స్టాల్మెంట్స్ (ఈఎంఐలు) కడుతున్నారు. సకాలంలో జీతాలు రాకపోతే వారి అకౌంట్లు బ్యాడ్ అకౌంట్స్‌గా మారి సిబిల్ స్కోర్ దెబ్బతినేది. మా ప్రభుత్వం రాగానే ఆర్థిక పరిస్థితి గందరగోళంగా ఉన్నప్పటికీ, సీఎం రేవంత్ రెడ్డి గారు 'ఉద్యోగుల హక్కులను కాపాడాలి' అని గట్టిగా నిర్ణయించుకుని, ఒకటో తేదీ నాడే జీతాలు ఇచ్చేలా కఠినమైన ప్రణాళికను అమలు చేశారని అన్నారు. ఉద్యోగ సంఘాలు ఎప్పటి నుంచో కోరుతున్న హెల్త్ కార్డ్‌ల సమస్యకు ప్రజా ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిస్తోందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఒక ప్రత్యేక 'ట్రస్ట్' ద్వారా ఉద్యోగులందరికీ పూర్తి స్థాయిలో 'క్యాష్‌లెస్' (నగదు రహిత) వైద్య సేవలు అందించేలా క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని, దీనివల్ల ఆరోగ్య భద్రత మరింత మెరుగవుతుందని భరోసా ఇచ్చారు.

**లబ్ధిదారులకు చేరవేసే వారధులు ఉద్యోగులే**

రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాల సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం పనిచేస్తోందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద రూ. 10 లక్షల ఉచిత వైద్యం, ఫీజు రీయింబర్స్‌మెంట్, రేషన్ కార్డులపై సన్నబియ్యం, కళ్యాణలక్ష్మి/షాదీ ముబారక్ ద్వారా రూ. 1,11,116 ఆర్థిక సాయం వంటి ఎన్నో పథకాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఈ సంక్షేమ ఫలాలను చిట్టచివరి లబ్ధిదారునికి చేర్చడంలో డెలివరీ మెకానిజంగా ఉద్యోగులే కీలక పాత్ర పోషిస్తున్నారని, అందుకే వారి కుటుంబ సంక్షేమాన్ని కూడా ప్రభుత్వం తన బాధ్యతగా తీసుకుందని కొనియాడారు.ఈ బీమా పథకం నమోదుకు ముందుకు వచ్చిన బ్యాంకర్లకు భట్టి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుదూర విజన్‌కు అనుగుణంగా 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు ఉద్యోగులు, బ్యాంకర్లు, ప్రభుత్వం చేయిచేయి కలిపి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, గడ్డం వివేక్ వెంకటస్వామి, మహమ్మద్ అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ సీవీ ఆనంద్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా
# విద్యుత్ భద్రతా వారోత్సవాలు

తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:

విద్యుత్ వినియోగంలో చేసే చిన్నపాటి నిర్లక్ష్యం మూలంగా ఎన్నో ప్రాణాలు బలవుతున్నాయని, వాటి నివారణకు ప్రజలు కచ్చితంగా తగిన జాగ్రత్తలు పాటించాలని తెలంగాణ సీఈఐజీ కే. నందకుమార్ స్పష్టం చేశారు. విద్యుత్ పరికరాల వినియోగంలో నాణ్యత, వాడకంలో భద్రత అత్యంత ఆవశ్యకమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి జూలై 2 వరకు జరగనున్న విద్యుత్ భద్రతా వారోత్సవాలను పురస్కరించుకుని ఆయన మాట్లాడారు. విద్యుత్ ప్రమాదాలకు ప్రధానంగా ఒక్క లూజ్ కనెక్షన్, నాసిరకం వైరింగ్ లేదా ఎర్తింగ్ లేకపోవడమే కారణమవుతున్నాయని తెలిపారు.

నేషనల్ సేఫ్టీ కౌన్సిల్, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ఆదేశాల మేరకు ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టరేట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఆయన వివరించారు. 'భద్రత అనేది కేవలం ఒక నినాదం కాదు.. అది జీవన విధానం కావాలి' అనే సందేశంతో విద్యుత్ ప్రమాదాల నివారణపై విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.



**పెరుగుతున్న విద్యుత్ ప్రమాదాలు..**

వేసవిలో ఏసీలు, గీజర్లు, ఇతర అధిక విద్యుత్ పరికరాల వినియోగం విపరీతంగా పెరగడంతో విద్యుత్ లోడ్ అధికమవుతోంది. సామర్థ్యానికి మించిన లోడ్‌తో కేబుళ్లు వేడెక్కి కాలిపోవడం, తద్వారా షార్ట్‌సర్క్యూట్లు, అగ్నిప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. లూజ్ కనెక్షన్లు, పాత వైరింగ్, నాసిరకం పరికరాల వినియోగం కూడా ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం విద్యాసంస్థలు, పరిశ్రమలు, కమర్షియల్ కాంప్లెక్స్‌లు, అపార్ట్‌మెంట్లు, గృహ సముదాయాల్లో ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్లు ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నారు. విద్యుత్ ప్రమాదాలకు గల కారణాలు, నివారణ చర్యలు, నాణ్యమైన పరికరాల వినియోగం, ప్రభుత్వం కల్పిస్తున్న భద్రతా సదుపాయాలపై ప్రజలను చైతన్యపరచనున్నారు.

**భద్రతే రక్షిస్తుంది!**

ప్రతి ఇంట్లో ఎంసీబీ, ఆర్‌సీబీ పరికరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సీఈఐజీ నందకుమార్ సూచించారు. అన్ని విద్యుత్ పరికరాలకు సరైన ఎర్తింగ్ ఉండాలని, వాడకంలో లేని ఏసీలు, గీజర్లు, ఇతర విద్యుత్ పరికరాలను వెంటనే స్విచ్ ఆఫ్ చేయాలని కోరారు. అపార్ట్‌మెంట్లు, పరిశ్రమల్లో స్మోక్ డిటెక్టర్లు, ఫైర్ డిటెక్టర్లు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. అలాగే లిథియం బ్యాటరీల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈవాహనాలు, బ్యాటరీ ఆధారిత పరికరాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో.. లిథియం అయాన్ బ్యాటరీల వల్ల అగ్నిప్రమాదాల ముప్పు ఎక్కువగా ఉంటోందని అధికారులు హెచ్చరిస్తున్నారు. బ్యాటరీ ఛార్జింగ్ కేంద్రాల్లో ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు, స్మోక్ డిటెక్షన్ వ్యవస్థలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు.

**విద్యుత్ భద్రతకు 10 బంగారు నియమాలు**

- ఇళ్లలో ఎంసీబీ, ఆర్‌సీబీ కచ్చితంగా అమర్చాలి.
- అన్ని విద్యుత్ పరికరాలకు ఎర్తింగ్ ఉండాలి.
- ఎక్కడైనా లూజ్ కనెక్షన్లు ఉంటే వెంటనే సరిచేయాలి.
- నాసిరకం వైరింగ్‌ను ఎట్టి పరిస్థితుల్లో వాడకూడదు.
- వాడకంలో లేని పరికరాలను స్విచ్ ఆఫ్ చేసి ఉంచాలి.
- స్మోక్, ఫైర్ డిటెక్టర్లు ఏర్పాటు చేయాలి.
- అత్యవసర పరిస్థితుల కోసం ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు అందుబాటులో ఉంచాలి.
- పిడుగుపాటు నుంచి రక్షణ కోసం లైట్నింగ్ అరెస్టర్లు అమర్చాలి.
- స్నానాల గదుల్లో (బాత్‌రూమ్స్) స్విచ్‌లు పెట్టకూడదు.
- విద్యుత్ పనులు చేసే సమయంలో సిబ్బంది రక్షణ పరికరాలు తప్పనిసరిగా వాడాలి.





# ప్రజల ప్రాణాలతో చెలగాటం..

హైదరాబాద్, జూన్ 25, సిరి న్యూస్:

హైదరాబాద్ నగరంలోని ప్రముఖ హోటళ్లు, రెస్టారెంట్లలో నాణ్యత లేని వంటశాలలు బయటపడుతున్నాయి. తాజాగా కొండాపూర్‌లోని 'జాయకా ఫుడ్ కోర్ట్' (Zayqa Food Court) లో షాకింగ్ నిజాలు వెలుగుచూశాయి. ఈ ఫుడ్ కోర్టులో ఎలుకలు విచ్చలవిడిగా తిరుగుతున్నాయంటూ ఓ కస్టమర్ వీడియో తీసి అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఫుడ్ సేఫ్టీ అధికారులు మెరుపు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో విస్తుపోయే విషయాలు బయటపడ్డాయి. రెస్టారెంట్‌లో ఎలుకలు విచ్చలవిడిగా తిరుగుతూ ఆహార పదార్థాల ప్యాకెట్లను కొరికేసినట్లు అధికారులు గుర్తించారు. అంతేకాకుండా ఫుడ్ ఐటమ్స్, ప్యాకేజింగ్ మెటీరియల్స్ స్టోర్ చేసే ప్రాంతాల్లో ఎలుకల విసర్జనలు పడి ఉండటాన్ని గమనించారు. వీటికి తోడు, అస్సలు పనిచేయని ఓ ఫ్రీజర్‌లో కుళ్లిపోయిన కూరగాయలు, పాడైపోయిన చికెన్ బిర్యానీని నిల్వ ఉంచినట్లు అధికారులు కనుగొన్నారు. కిచెన్ పరిసరాలన్నీ తీవ్ర అపరిశుభ్రంగా మారడమే కాకుండా, కనీస నిబంధనలైన ఉద్యోగుల మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, రెస్టారెంట్ పెస్ట్ కంట్రోల్ రికార్డులు ఏవీ యాజమాన్యం వద్ద అందుబాటులో లేవు. ఈ స్థాయిలో ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకుంటూ తీవ్రమైన ఉల్లంఘనలకు పాల్పడినందుకు గానూ ఫుడ్ సేఫ్టీ అధికారులు జాయకా ఫుడ్ కోర్ట్ ఫుడ్ లైసెన్స్‌ను తక్షణమే సస్పెండ్ చేశారు. అనంతరం ఆ ఫుడ్ కోర్టును పూర్తిగా సీజ్ చేశారు. నగరంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న తనిఖీల్లో ప్రముఖ రెస్టారెంట్ల అసలు రంగు బయటపడుతుండటంతో నగరవాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**నగరంలో నాణ్యత కొరత..**

ఇక, నగరవాసులకు బిర్యానీ అంటే కేవలం ఆహారం కాదు, అదొక ఎమోషన్. కానీ గత కొన్ని రోజులుగా హైదరాబాద్‌లోని ప్రముఖ హోటళ్లు, పేరున్న రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు జరుపుతున్న తనిఖీలు చూస్తుంటే.. మనం తినేది ఆహారమా లేక రోగాలా? అనే భయం పట్టుకుంటోంది. తిండి ప్రియులకు ఈ నిజాలు నిజంగానే విస్తుగొలుపుతున్నాయి. టాస్క్‌ఫోర్స్ అధికారులు నగరంలోని ఐటీ కారిడార్ నుంచి పాతబస్తీ వరకు జరిపిన మెరుపు దాడుల్లో దిగ్భ్రాంతికరమైన విషయాలు బయటపడ్డాయి. చికెన్, మటన్ ముక్కలు కుళ్ళిపోయి, బూజు పట్టినా సరే.. వాటికి రంగులు, మసాలాలు దట్టించి కస్టమర్ల ప్లేట్లలోకి నెట్టేస్తున్నారు. చికెన్ 65, కబాబ్స్ వంటి వంటకాలు చూడగానే నోరూరుంచేలా చేయడానికి క్యాన్సర్‌కు దారితీసే ప్రమాదకరమైన సింథటిక్ రంగులను విచ్చలవిడిగా వాడుతున్నారు. ఇక కిచెన్‌లలో ఈగలు, బొద్దింకలు, ఎలుకలు స్వైరవిహారం చేస్తున్నాయి. డ్రైనేజీ పైపుల పక్కనే వంటకాలను సిద్ధం చేయడం, కనీసం చేతులకు గ్లౌజ్స్ లేకుండా వండడం, వాడిన నూనెనే మళ్లీ మళ్లీ మరిగిస్తూ వాడడం సర్వసాధారణమైపోయింది.



## స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో
# మరోసారి అగ్నిప్రమాదం

హైదరాబాద్, జూన్ 25, సిరి న్యూస్:

సికింద్రాబాద్‌లోని స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో గురువారం మరోసారి అగ్నిప్రమాదం చోటుచేసుకుని కలకలం రేపింది. భవనం నుంచి ఒక్కసారిగా మంటలు, దట్టమైన పొగలు వ్యాపించడంతో లోపల ఉన్న వ్యాపారులు, సందర్శకులు భయాందోళనలకు గురై బయటకు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు.

కాంప్లెక్స్ మొదటి అంతస్తులో ఉన్న ఓ కార్యాలయంలో ప్రమాదం సంభవించినట్లు అధికారులు తెలిపారు. మంటలు వేగంగా వ్యాపించడంతో భవనం అంతటా పొగలు అలుముకున్నాయి. దీంతో లోపల ఉన్న వారిని అప్రమత్తం చేసి బయటకు తరలించారు.

**కార్యాలయంలోనే ప్రమాదం**

వ్యాక్స్ కన్సల్టింగ్ సొల్యూషన్స్ కార్యాలయంలో తొలుత మంటలు చెలరేగినట్లు ప్రాథమికంగా గుర్తించారు. కార్యాలయంలో వెలిగించిన దీపం కారణంగా వైర్లకు మంటలు అంటుకుని షార్ట్ సర్క్యూట్ జరిగి ఉండవచ్చని అగ్నిమాపక అధికారులు అనుమానిస్తున్నారు. అయితే ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలను నిర్ధారించేందుకు విచారణ కొనసాగుతోంది.

దట్టమైన పొగ కారణంగా అగ్నిమాపక సిబ్బందికి సహాయక చర్యల్లో ఇబ్బందులు ఎదురయ్యాయి. అయినప్పటికీ ఫైర్ టెండర్ల సాయంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు సిబ్బంది తీవ్రంగా శ్రమించారు. భవనంలో ఎవరైనా చిక్కుకున్నారా అనే కోణంలో కూడా తనిఖీలు నిర్వహించారు.

**మళ్లీ పునరావృతమైన ప్రమాదం**

గతంలో ఇదే స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో జరిగిన భారీ అగ్నిప్రమాదం తీవ్ర విషాదానికి కారణమైన విషయం తెలిసిందే. ఆ ఘటనలో ప్రాణనష్టం, ఆస్తినష్టం సంభవించగా, ఇప్పుడు మళ్లీ అదే భవనంలో అగ్నిప్రమాదం చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది.

స్థానికులు, వ్యాపారులు భవన భద్రతా ప్రమాణాలపై ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**విచారణ కొనసాగుతోంది**

ప్రస్తుత ప్రమాదంలో జరిగిన నష్టం, అగ్నిప్రమాదానికి గల అసలు కారణాలపై అగ్నిమాపక శాఖ అధికారులు దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు విచారణ అనంతరం వెల్లడి కానున్నాయి. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# ప్రైవేట్ కాలేజీలకు తాత్కాలిక ఊరట

మొదటిపేజీ తరువాయి

జరిపిన న్యాయస్థానం వచ్చే మంగళవారం వరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది. దీంతో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలకు స్వల్ప ఊరట లభించింది. విచారణ సందర్భంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుల అంశంపై హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. కాలేజీలకు చెల్లించాల్సిన బకాయిలు విడుదల చేయకుండా, మరోవైపు విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయవద్దని ఆదేశించడం వల్ల విద్యాసంస్థలు ఎలా నిర్వహిస్తాయని కోర్టు అభిప్రాయపడింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం బడ్జెట్‌లో ఎంత మొత్తం కేటాయించారో వివరాలు సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

**బకాయిలపై ప్రభుత్వ వివరణ**

బడ్జెట్ సమావేశాలు ముగిసినప్పటికీ పెండింగ్ బకాయిలు ఎందుకు విడుదల కాలేదని హైకోర్టు ప్రశ్నించింది. బకాయిల చెల్లింపుకు నిర్దిష్ట గడువు తెలియజేయాలని కోరింది. దీనికి స్పందించిన ప్రభుత్వ న్యాయవాది, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన బకాయిలన్నింటినీ ఆగస్టు 15లోపు చెల్లిస్తామని కోర్టుకు తెలిపారు. దీనిపై స్పందించిన ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు, ప్రభుత్వం పేర్కొన్న గడువులోగా బకాయిలన్నీ పూర్తిగా విడుదల చేస్తే తాము దాఖలు చేసిన పిటిషన్లను ఉపసంహరించుకుంటామని న్యాయస్థానానికి తెలియజేశాయి.

**విద్యార్థుల ఆందోళన**

ఈ కేసులో తమను కూడా భాగస్వాములను చేయాలని కోరుతూ పలువురు విద్యార్థులు పిటిషన్లు దాఖలు చేశారు. విద్యార్థుల తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ప్రభుత్వం, కాలేజీ యాజమాన్యాల మధ్య వివాదంలో విద్యార్థులే నష్టపోతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం రెండో, మూడో, నాలుగో సంవత్సరాలు చదువుతున్న విద్యార్థుల చదువులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోర్టును కోరారు. అలాగే ప్రభుత్వం జారీ చేసే కొత్త నిబంధనలు లేదా ఉత్తర్వులు ఉంటే, అవి ఈ విద్యా సంవత్సరంలో కొత్తగా చేరే విద్యార్థులకు మాత్రమే వర్తించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కేసులో తదుపరి వాదనలను అడ్వకేట్ జనరల్ స్వయంగా వినిపిస్తారని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలియజేయడంతో, హైకోర్టు విచారణను వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది.

# సంక్షేమమే ప్రజా ప్రభుత్వ అజెండా

హైదరాబాద్, జూన్ 25, సిరి న్యూస్:

సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ఇందిరమ్మ ప్రజాప్రభుత్వం కృషి చేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గురువారం బాబాసాహెబ్ అంబేద్కర్ సెక్రటేరియట్ లో బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రభుత్వశాఖల సమీక్షా సమావేశం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో జరిగింది. ఈ ఈ సమావేశంలో మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ప్రైవేట్ భవనాల్లో వసతి పొందుతున్న విద్యార్థులను సాధ్యమైనంత మేరకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు మార్చే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న పాఠశాలలు హాస్టళ్లో గురుకులాలలో మరమ్మతు పనులు ఒక నెలలోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే 2023 నుంచి పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.7.5 కోట్ల మరమ్మతు బిల్లులను ప్రాధాన్యతతో క్లియర్ చేయాలని ఆర్థిక శాఖ అధికారులకు ఉప ముఖ్యమంత్రి సూచించారు. సంక్షేమ గురుకులాలు, హాస్టళ్ల రెంట్ ఛార్జీలు, డైట్, కాస్మోటిక్ ఛార్జీలకు సంబంధించిన బిల్లులను ఎప్పటికప్పుడు ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ కు పంపాలని ఆయా శాఖ కార్యదర్శులకు ఉప ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులకు సంబంధించిన బిల్లులు ఏ కారణం చేతనైనా పంపక పోతే.. పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆయన అధికారులను హెచ్చరించారు. స్టడీ సర్కిళ్లను బలోపేతం చేసి, యూపీఎస్సీ, గ్రూప్ సర్వీసులు, ఇతర పోటీ పరీక్షల్లో విజయశాతాన్ని పెంచాలన్నారు. సంక్షేమ శాఖలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులను సమర్పించాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా వాటిని వెంటనే ఆర్థిక శాఖ క్లియరెన్స్ చేస్తుందని అన్నారు. అంబేద్కర్ టవర్, బాబూ జగ్జీవన్ రామ్ విద్యార్థి వసతి భవనాల నిర్మాణానికి సంబంధించి నెలవారీ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను అదేశించారు. బహుళ అంతస్తుల అంబేద్కర్ భవనాన్ని 2027 ఏప్రిల్ 14న ప్రారంభించేలా లక్ష్యం నిర్దేశించుకోవాలన్నారు. అన్ని స్వయం ఉపాధి కార్యక్రమాలను రాజీవ్ యువ వికాసం కింద అమలు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రతిపాదిత ఈవీ ద్విచక్ర వాహన (స్కూటర్) పథకంకు సంభందించిన పూర్తి నివేదికను సమర్పించాలన్నారు. మెరుగైన ఆర్థిక ప్రణాళిక కోసం వార్షిక, త్రైమాసిక నిధుల అవసరాలను సమర్పించాలని తెలిపారు. అన్ని జిల్లాల్లో డా. బి.ఆర్. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ల స్థాపనకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆర్థిక శాఖతో సమన్వయం చేసుకుంటూ బిల్లులను క్రమం తప్పకుండా సమర్పించి క్లియరెన్స్ పొందాలని ఆయా శాఖల కార్యదర్శులకు ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రజాప్రభుత్వం వచ్చాక 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మొటిక్ చార్జీలు ఒకేసారి పెంచిందని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. పెంచడమే కాకుండా ఆ బిల్లులు అన్ని ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నామని ఆయన చెప్పారు. సంక్షేమ శాఖల ఆధ్వర్యంలోని అన్ని విద్యాసంస్థల్లో చదువుకుంటున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రజా ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని అన్నారు.

## ఖైరతాబాద్ మహా గణపతి
# ఉత్సవాలకు అంకురార్పణ

హైదరాబాద్, జూన్ 25, సిరి న్యూస్:

ఖైరతాబాద్ బడా గణేశుడి ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు మొదలయ్యాయి. నగరంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఖైరతాబాద్ మహా గణపతి ఉత్సవాలకు అంకురార్పణ జరిగింది. నిర్జల ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ, శ్రీ గణేష్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో గురువారం సాంప్రదాయబద్ధంగా కర్ర పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 69 అడుగుల భారీ విగ్రహం నమూనా పోస్టర్‌ను ఉత్సవ కమిటీ ఆవిష్కరించింది. ఈ ఏడాది పంచముఖ సంకటహర మహాగణపతిగా ఖైరతాబాద్ గణేశుడు దర్శనమివ్వనున్నాడు. విగ్రహానికి ఓ వైపు సోమనాథ్ జ్యోతిర్లింగం, మరోవైపు కాళీమాత విగ్రహాలను ఏర్పాటు చేయనున్నారు. సెప్టెంబర్ 14న వినాయక చవితి పండుగ జరగనుంది. ఈ ఏడాదితో ఖైరతాబాద్‌లో బడా గణేషుడి ఉత్సవాలు ప్రారంభమై 72 ఏళ్లు పూర్తికానున్నాయి. ఈ పూజా కార్యక్రమం అనంతరం స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ ఈ ఏడాది కొలువుదీరనున్న వినాయకుడి నమూనా పోస్టర్‌ను అధికారికంగా విడుదల చేశారు. రాబోయే వినాయక చవితి పండుగ నాటికి, అంటే కేవలం 82 రోజుల్లోనే అన్ని హంగులతో కూడిన 70 అడుగుల భారీ మహా గణపతి విగ్రహాన్ని పూర్తి చేస్తామని ఉత్సవ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం జరుగుతున్న యుద్ధాలు సమసిపోయి, శాంతి చేకూరాలనే సంకల్పంతో ఈ సారి ఖైరతాబాద్ గణేషుడిని 'పంచముఖ సంకట హార మహా గణపతి' రూపంలో ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ ప్రతినిధులు వెల్లడించారు. ఈ భారీ విగ్రహానికి కుడి వైపున ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన సోమనాథ్ జ్యోతిర్లింగం రూపాన్ని, ఎడమ వైపున భక్తులను రక్షించే కాళికామాత విగ్రహాన్ని అద్భుతంగా తీర్చిదిద్దనున్నారు. లోకకల్యాణార్థం కొలువుదీరనున్న ఈ పంచముఖ గణపతి విశేష రూపం భక్తులను విశేషంగా ఆకట్టుకోనుంది.

# కొడుకులతో కలిసి స్కెచ్..!

హైదరాబాద్, జూన్ 25, సిరి న్యూస్:

హైదరాబాద్‌లోని ఐఎస్‌సదన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఏటీఎం నగదు చోరీ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. నగదు రవాణా వ్యాన్ డ్రైవర్‌గా పనిచేస్తున్న వ్యక్తే తన ఇద్దరు కుమారులతో కలిసి ఈ చోరీకి పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. రూ.17 లక్షల నగదుతో పరారైన నిందితుల కోసం పోలీసులు విస్తృత గాలింపు చేపట్టారు. జగిత్యాలకు చెందిన శ్రీనివాస్ కొద్ది నెలల క్రితం ఓ ప్రైవేటు భద్రతా సంస్థలో డ్రైవర్‌గా చేరాడు. విధుల్లో భాగంగా క్యాష్ కస్టోడియన్లు, గన్‌మెన్‌తో కలిసి నగరంలోని పలు ఏటీఎంలలో నగదు నింపే బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఘటన జరిగిన రోజూ నగరంలోని ఆరు ప్రాంతాల్లో నగదు రీఫిల్లింగ్ పూర్తి చేసిన బృందం ఈదిబజార్‌లోని ఎస్‌బీఐ ఏటీఎం వద్దకు చేరుకుంది.

ఏటీఎంలో నగదు నింపేందుకు క్యాష్ కస్టోడియన్లు, గన్‌మెన్ లోపలికి వెళ్లిన సమయంలో వ్యాన్ వద్ద ఒంటరిగా ఉన్న శ్రీనివాస్ ముందుగానే సిద్ధం చేసుకున్న ప్రణాళికను అమలు చేశాడు. వ్యాన్‌లో ఉన్న రూ.17 లక్షల నగదు బ్యాగ్‌ను తీసుకుని బయట వేచి ఉన్న తన పెద్ద కుమారుడి ద్విచక్ర వాహనంపై అక్కడి నుంచి పరారయ్యాడు.

ఏటీఎం నుంచి బయటకు వచ్చిన సిబ్బంది డ్రైవర్ కనిపించకపోవడంతో పాటు నగదు బ్యాగ్ కూడా లేకపోవడం గమనించి వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

సీసీటీవీ దృశ్యాలను పరిశీలించగా వ్యాన్‌ను మొదటి నుంచే ఓ ద్విచక్ర వాహనం వెంబడిస్తున్నట్లు గుర్తించారు. ఆ వాహనాన్ని నడిపింది శ్రీనివాస్ పెద్ద కుమారుడేనని నిర్ధారించారు. చోరీ అనంతరం ఇద్దరూ ఉప్పుగూడ ప్రాంతానికి చేరుకుని అక్కడ చిన్న కుమారుడిని కలిశారు. దొంగిలించిన నగదులో కొంత మొత్తాన్ని అతనికి ఇచ్చిన తర్వాత శ్రీనివాస్, అతని పెద్ద కుమారుడు మరో వాహనంలో శంషాబాద్ వైపు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు.

సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ దృశ్యాల ఆధారంగా నిందితుల కదలికలను పోలీసులు గుర్తించారు. పరారీలో ఉన్న ముగ్గురి కోసం ప్రత్యేక బృందాలు ముమ్మరంగా గాలిస్తున్నాయి. త్వరలోనే నిందితులను అదుపులోకి తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# 30 గిన్నిస్ రికార్డులతో గీతం పూర్వ విద్యార్థిని ఘనత..

- దేశంలోనే అత్యధిక గిన్నిస్ ప్రపంచ రికార్డులు సాధించిన శివాలి శ్రీవాస్తవ



పటాన్చెరు, జూన్ 25 (సిరి న్యూస్):

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ పూర్వ విద్యార్థిని శివాలి శ్రీవాస్తవ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. మొత్తం 30 గిన్నిస్ ప్రపంచ రికార్డులను సాధించి దేశంలోనే అత్యధిక గిన్నిస్ ప్రపంచ రికార్డులు కలిగిన వ్యక్తిగా నిలిచినట్లు విశ్వవిద్యాలయం గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది.2016-2020 బ్యాచ్‌కు చెందిన శివాలి శ్రీవాస్తవ ఇటీవల తన తల్లిదండ్రులు కవితా శ్రీవాస్తవ, అనిల్ శ్రీవాస్తవలతో కలిసి మరో ఏడు కొత్త గిన్నిస్ ప్రపంచ రికార్డులను అధికారికంగా అందుకున్నారు. దీంతో వారి కుటుంబం సాధించిన మొత్తం గిన్నిస్ ప్రపంచ రికార్డుల సంఖ్య 30కు చేరుకుంది.ఒరిగామి, పేపర్ ఆర్ట్ రంగాల్లో అసాధారణ ప్రతిభ కనబర్చిన శివాలి, సృజనాత్మకత, అంకితభావం, కచ్చితత్వం, పట్టుదలతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు. ఆమె తన తల్లిదండ్రులతో కలిసి లక్షలాది కాగితపు కళాఖండాలను రూపొందించి అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్నారు.శ్రీవాస్తవ కుటుంబం సాధించిన ఈ విజయాలు కేవలం రికార్డులకే పరిమితం కాకుండా సహనం, కఠోర శ్రమ, కళాత్మక నైపుణ్యం, కుటుంబ సహకారానికి ప్రతీకగా నిలిచాయని విశ్వవిద్యాలయం పేర్కొంది.ఈ చారిత్రాత్మక ఘనత సాధించిన శివాలి శ్రీవాస్తవకు గీతం యాజమాన్యం, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. కళ, ఆవిష్కరణ, సృజనాత్మకతల సమ్మేళనంగా ఆమె సాధించిన విజయాలు దేశానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువస్తున్నాయని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# మండలంలో ఎస్ఐఆర్ సర్వే ప్రక్రియ ప్రారంభం

## తాహాసిల్దార్ విజయలక్ష్మి



వెల్దుర్తి,జూన్ 25( సిరి న్యూస్):

మండల వ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్వే ప్రక్రియ గురువారం ప్రారంభం అయింది అని తహసిల్దార్ విజయలక్ష్మి తెలిపారు.ఈ సందర్భంగా బిఎల్ఓ లకు ఎన్యూమరేషన్ పత్రాలను అందజేశారు.అనంతరం బిఎల్ఓ లు గ్రామాలలో వార్డుల్లో ఇంటింటికి వెళ్లి ఓటర్లను అందజేశారు.ఓటర్లే ఈ దరఖాస్తులను పూర్తి చేసి బిఎల్ఓ లకు అందజేయాలని అధికారులు తెలిపారు.రెండు రోజుల తర్వాత బిఎల్ఓలు ఇంటింటికి వెళ్లి దరఖాస్తులు సేకరిస్తారు.ఏదైనా అత్యవసర సేవల కోసం లేదా ఒక వేళ బిఎల్ఓలు ఫారం ఇవ్వకుండా ఇంటికి రాకపోయినా 1950 టోల్ ఫ్రీ నంబర్ కు సంప్రదించాలని అధికారులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ ఏజెంట్లు తమ విధిగా పాల్గొని అర్హులైన ప్రతి ఒక్క ఓటర్ పేరు జాబితాలో ఉండేలా చూడాలని, ఫారం నింపే సమయంలో ఓటర్లకు తోడుగా ఉండి సలహాలు, సూచనలు ఇవ్వాలని బిఎల్ఎలకు సూచించారు.జూలై 24 లోగా నింపిన ఫారాలను తిరిగి సమర్పించాలని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ విజయలక్ష్మి రెవెన్యూ ఇన్స్పెక్టర్ నర్సింగ్ యాదవ్, ఎన్నికల అధికారులు, కార్యదర్శులు,జిపిఓ లు,బిఎల్ఓలు బిఎల్ఎలు తదితరులు పాల్గొన్నారు.

# 11వ వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత




వెల్దుర్తి,జూన్, 25( సిరి న్యూస్):

వెల్దుర్తి మండల కేంద్రంలో నిర్వహించే 11వ రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవం సందర్భంగా గురువారం వెల్దుర్తి పట్టణానికి చెందిన గౌడ సంఘం నాయకులు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కి రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ నెల 28,29, 30, తేదీలలో జరుగు రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవానికి అధిక సంఖ్యలో భక్తజనం పాల్గొనాలని గౌడ సంఘం నాయకులు కోరారు.

# పార్ట్ టైం ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

- మెదక్ జిల్లాలో పార్ట్ టైం ఉపాధ్యాయుల నియామకం
- సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో ఖాళీల భర్తీకి నోటిఫికేషన్.
- ఈ నెల 26 నుండి జూలై 4 వరకు దరఖాస్తుల స్వీకరణ.
- జూలై 6న డెమో మరియు ఇంటర్వ్యూల నిర్వహణ.
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.

మెదక్ జూన్,25(సిరి న్యూస్)



మెదక్ జిల్లాలో పార్ట్ టైం ఉపాధ్యాయుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉద్యోగాల నోటిఫికేషన్కు సంబంధించి కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల పరిధిలో ఉన్న మెదక్, తూప్రాన్, రామాయంపేట, కుల్చారం పాఠశాలలు, జూనియర్ కళాశాలలో, TGSWRDC (W) మెదక్ డిగ్రీ కళాశాలలో మొత్తం 23 ఖాళీ పోస్టు ఉన్నట్లు పేర్కొన్నారు.వీటిలో జూనియర్ లెక్చరర్లు(తెలుగు ,ఇంగ్లిష్ బోటనీ), పీజీటీలు తెలుగు కాకుండ మిగత అన్ని సబ్జెక్టులు) టీజీటీలు(తెలుగు, హిందీ, ఫిజికల్ సైన్స్, బయోసైన్స్) పిజికల్ డైరెక్టర్, పిఈటి, లైబ్రేరియన్ పోస్టులు ఉన్నాయని తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులు నిర్దేశించిన విద్యార్హతలు కలిగి ఉండాలనీ,గురుకుల విద్యాసంస్థల నిబంధనల మేరకు మహిళా విద్యాసంస్థలలో మహిళలకే ప్రాధాన్యత ఇవ్వబడుతుందని వివరించారు.ఖాళీగా ఉన్న వివిధ బోధనా పోస్టులను 2026-27 సంవత్సరానికి పార్ట్ టైం ప్రతిపాదికన భర్తీ చేయనున్నట్లు తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు జూన్ 26 నుండి జులై 04వరకు తమ ఒరిజినల్ , జిరాక్స్ పత్రాలతో దరఖాస్తులు సమర్పించవచ్చన్నారు.దరఖాస్తుల పరిశీలనానంతరం జూలై 06-ఉదయం 10:00 గంటలకు TGSWRS/JC(G) మెదక్ లో సబ్జెక్టు నిపుణుల కమిటీ ద్వారా డెమో , ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయన్నారు.ఇతర వివరాల కోసం మెదక్ జిల్లా సమన్వయకర్త అయిన అనురాధ గారిని 9059526124 సంప్రదించలన్నారు.

# బండలగూడ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి..

- ఎమ్మెల్యే జీఎంఆర్ సహకారంతో చర్యలు : యాదగిరి యాదవ్

పటాన్‌చెరు, జూన్ 25 (సిరి న్యూస్):

జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని బండలగూడ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో కృషి చేస్తానని రామచంద్రాపురం మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ నాయకుడు నాలకంటి యాదగిరి యాదవ్ అన్నారు. ఎమ్మెల్యే సూచన మేరకు గురువారం హెచ్ఎండబ్ల్యూఎస్ ఏఈ ప్రేమ్ కుమార్‌తో కలిసి బండలగూడలోని పలు ప్రాంతాల్లో పర్యటించి స్థానిక సమస్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానికులు తమ ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి కొరత, డ్రైనేజీ సమస్యల వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను యాదగిరి యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆయన, ప్రజలకు ఇబ్బందులు లేకుండా వీలైనంత త్వరగా పరిష్కార చర్యలు చేపట్టాలని జలమండలి అధికారులను





కోరారు.అనంతరం యాదగిరి యాదవ్ మాట్లాడుతూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకునేలా కృషి చేస్తానన్నారు. ప్రజల సంక్షేమం, సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని, పదవులు కంటే ప్రజల విశ్వాసమే తనకు ముఖ్యమని పేర్కొన్నారు.తాను ఎంపీపీగా ఉన్న సమయంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సహకారంతో ఈ ప్రాంతంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం కూడా ఎమ్మెల్యే సూచనలు, ఆదేశాలను పాటిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తున్నానని తెలిపారు. బండలగూడ ప్రాంత అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని యాదగిరి యాదవ్ భరోసా ఇచ్చారు.

# ఎస్ఐఆర్-2026పై విస్తృత ప్రచారం...

- పటాన్‌చెరులో 2కే రన్..
- ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పరిశీలించిన ఈఆర్ఓ

పటాన్‌చెరు, జూన్ 25 (సిరి న్యూస్):

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్-2026)ను విజయవంతం చేసేందుకు పటాన్‌చెరులో గురువారం విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు ఈఆర్ఓ వెంకటేశ్వరరావు శ్రీరామ్‌నగర్ కాలనీలో ఫీల్డ్ విజిట్ నిర్వహించి ఇంటింటికి జరుగుతున్న ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను పరిశీలించారు.ఏఈఆర్ఓ, డీఎల్ఎంటీ, డీటీలు, ఈపిక్ సిబ్బంది, బీఎల్ఓ సూపర్‌వైజర్లు, బీఎల్ఓలతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించిన ఈఆర్ఓ వెంకటేశ్వరరావు, బీఎల్ఓ యాప్‌లో ఫారాల పంపిణీ నమోదును తనిఖీ చేశారు. ఓటర్లకు




అందజేస్తున్న ఫారాల వివరాలను పరిశీలించి, పంపిణీ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.అనంతరం ఎస్ఐఆర్-2026 కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు పటాన్‌చెరు పట్టణంలో 2కే రన్ నిర్వహించారు. ఈ రన్‌లో ఎన్నికల సిబ్బంది, బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్‌వైజర్లు, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొని ఓటు హక్కు ప్రాముఖ్యతను చాటిచెప్పారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు ఓటరు జాబితాలోని వివరాలను సరిచూసుకుని అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని సూచించారు. ప్రజల సహకారంతో ఎస్ఐఆర్-2026 కార్యక్రమాన్ని విజయవంతం చేసి, ఓటరు జాబితాను మరింత పకడ్బందీగా రూపొందించడమే లక్ష్యమని తెలిపారు.



# స్వర్ణకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షులు పూన రవి చారి.

మెదక్ జూన్, 25(సిరి న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో స్వర్ణకారుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షులు పూనా రవీందర్ చారి పేర్కొన్నారు.ఇతర వృత్తి కుల సంఘాల మాదిరిగా స్వర్ణకారులకు కూడా ప్రత్యేక కార్పొరేషన్,వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మెదక్ కలెక్టరేట్ ముందు విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఏఓకు వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షులు పూనా రవిందర్ చారి, ప్రధాన



కార్యదర్శి సుంకోజు దామోదర్ చారి మాట్లాడుతూ...జి.ఓ.272కు సవరణ చేయాలని డిమాండ్ చేశారు. దీనివల్ల దొంగిలించబడిన బంగారానికి సంబంధించి నిరాధారమైన రికవరీ చర్యల నుండి స్వర్ణకారులకు రక్షణ లభిస్తుందన్నారు. చేనేత,గీత కార్మికుల మాదిరిగానే, 50 ఏళ్లు పైబడిన స్వర్ణకారులకు కూడా రూ. 5 వేల పెన్షన్ అందించాలని, వృత్తిని కోల్పోయి ఆత్మహత్యలు చేసుకున్న స్వర్ణకారులకు ఆర్థిక సహాయం చేసి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. స్వర్ణకారుల వృత్తిని రాష్ట్ర ప్రభుత్వం కాపాడాలని, కీ.శే.డా. వై.ఎస్. రాజశేఖర్రెడ్డి ఆమోదించిన 5 మెన్ కమిటి నివేదిక తమిళనాడు తరహా తెలంగాణలో అమలు చేయాలన్నారు. తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్ తరహా స్వర్ణకారుల కార్పోరేషన్ వెల్ఫేర్ బోర్డ్ తెలంగాణలో ఏర్పాటు చేయాలి.స్వర్ణకారుల పోలీస్ వేధింపులను ప్రభుత్వం అరికట్టాలి. విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం జిల్లా రాష్ట్ర కార్యదర్శి నెమలి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి వెంకటేశం, పట్టణ అధ్యక్షులు బ్రహ్మాచారి, కార్యదర్శి వేణు, కోశాధికారి కాశీనాథ్, శంకర్ దయాళ్ చారి, బ్రహ్మాచారి, రవి, శ్రీనివాస్ చారి, జెవెల్ శ్రీనివాస్ చారి, నవీన్ రవీందర్ చారి, రమేష్ చారి, నరేష్ చారి, సిద్ధిరాములు, కిశోర్, నాగేందర్, స్వర్ణకారులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు జీవితం నాశనం చేసుకోవద్దు

## పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్

పాపన్నపేట్ జూన్ 25 (సిరి న్యూస్):

యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వాటి జోలికి వెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దని పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.గురువారం పాపన్నపేటలో మత్తుపదార్థాల నిర్మూలనపై జూనియర్ కళాశాల విద్యార్థులతో కళాశాల నుండి గ్రామంలోని ప్రధాన రోడ్డు వరకు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. మెదక్ బొడ్మట్ పల్లి ప్రధాన రోడ్డుపై చౌరస్తా వద్ద డ్రగ్స్ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేశారు.అనంతరం ఎస్సై శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ. విద్యార్థులు మంచి అలవాట్లతో జీవిత లక్ష్యాలను సాధించాలని సూచించారు. యువత, విద్యార్థులు చెడు వ్యవసనాల వైపు వెళ్లొద్దన్నారు. తల్లిదండ్రులు పిల్లల కదలికలను గమనించాలన్నారు. ఎక్కడైనా గంజాయి, డ్రగ్స్, తదితర మత్తు పదార్థాలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నర్సింలు, కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్ సంతోష్ కుమార్, అధ్యాపకులు శ్రీనివాస్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ భూతాన్ని తరిమేద్దాం..!

- తాత్కాలిక ఆనందం కోసం జీవితాన్ని నాశనం చేసుకోవద్దు.
- డ్రగ్స్‌కు దూరంగా ఉంటేనే ఉజ్వల భవిష్యత్.
- వ్యసనాలకు బానిసైతే భవిష్యత్ అంధకారమే.
- మంబోజిపల్లి గీతా హైస్కూల్ లో విద్యార్థులకు దిశా నిర్దేశం.
- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు.




**మెదక్ జూన్, 25(సిరి న్యూస్)**

తాత్కాలిక ఆనందం కోసం మత్తు పదార్థాల బారిన పడితే జీవితాన్నే కోల్పోయే పరిస్థితులు ఎదురవుతాయని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు,విద్యార్థులను హెచ్చరించారు.నషా ముక్త్ భారత్ అభియాన్—మిషన్ పరివర్తన్ కార్యక్రమాల్లో భాగంగా గురువారం మెదక్ మండలం మాబోజిపల్లి గీత హైస్కూల్లో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విద్యార్థి దశలో తీసుకునే ప్రతి నిర్ణయం భవిష్యత్తును నిర్దేశిస్తుందని, తాత్కాలిక ఆనందం,చెడు స్నేహాలు, ఆసక్తి కోసం మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దని సూచించారు. డ్రగ్స్ కు దూరంగా ఉంటేనే ఉజ్వల భవిష్యత్తు. ప్రస్తుతం కొందరు యువత డ్రగ్స్‌తో పాటు పెట్రోల్ వాసన పీల్చడం, వైట్నర్, నెయిల్ పాలిష్ వంటి రసాయన పదార్థాలను దుర్వినియోగం చేస్తూ కొత్త రకాల వ్యసనాలకు లోనవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి అలవాట్లు మెదడు, గుండె, ఊపిరితిత్తులు తదితర కీలక అవయవాలపై తీవ్ర ప్రభావం చూపి ప్రాణాపాయ పరిస్థితులకు దారితీసే ప్రమాదం ఉందన్నారు.కొన్ని గ్రామీణ ప్రాంతాల్లో కొందరు మహిళలు ఇతర మత్తు పానీయాలకు అలవాటు పడటం వల్ల గర్భిణులు, శిశువుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని వివరించారు. వ్యసనాలకు గురైన వారిని నిర్లక్ష్యం చేయకుండా చికిత్స, కౌన్సెలింగ్ ద్వారా సాధారణ జీవితంలోకి తీసుకురావడానికి కుటుంబ సభ్యులు సహకరించాలని సూచించారు.రాష్ట్రంలో గతంలో జరిగిన కొన్ని సంచలనాత్మక నేరాల ఉదాహరణలతో మత్తు పదార్థాల దుష్పరిణామాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు చెడు స్నేహాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు.అనంతరం డ్రగ్స్ వ్యతిరేక అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. విద్యార్థులతో కలిసి మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించి, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి మద్దతుగా నిర్వహించిన మానవహారంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, జిల్లా మహిళా & శిశు సంక్షేమ అధికారి (డీడబ్ల్యూఓ), డిప్యూటీ జిల్లా వైద్య & ఆరోగ్య అధికారి (డిప్యూటీ డీఎంహెచ్‌వో), జిల్లా విద్యాశాఖ అధికారి రాజు , మెదక్ రూరల్ సీఐ కృష్ణమూర్తి, గీత హైస్కూల్ కరస్పాండెంట్ రామాంజనేయులు, ప్రధానోపాధ్యాయురాలు మాధవి, ఉపాధ్యాయులు, పోలీసు అధికారులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.






# బండ్లగూడలో సర్ ప్రక్రియ పరిశీలన..

- అదనపు కలెక్టర్ తో కలిసి పర్యటించిన మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్




**పటాన్చెరు, జూన్ 25 (సిరి న్యూస్):**

కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా గురువారం జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని బండ్లగూడలో అదనపు కలెక్టర్ పాండు పర్యటించి ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ అదనపు కలెక్టర్ పాండును మర్యాద పూర్వకంగా కలిసి స్థానిక పరిస్థితులను వివరించారు. బండ్లగూడ ప్రాంతంలో ఉపాధి నిమిత్తం వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలు శాశ్వత నివాసం ఏర్పరచుకుని జీవనం సాగిస్తున్నారని ఆయన తెలిపారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి ఓటును అత్యంత జాగ్రత్తగా పరిశీలించాలని, ఓటును తొలగించే ముందు సంబంధిత రాజకీయ పార్టీల ప్రతినిధులతో సంప్రదింపులు జరపాలని యాదగిరి యాదవ్ అధికారులను కోరారు. ఓటర్ల హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా పారదర్శకంగా ప్రక్రియను నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను నిబంధనల మేరకు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల నుంచి కూడా వివరాలు సేకరించారు.ఈ కార్యక్రమంలో పటాన్చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, తహసీల్దార్లు హరిబాబు, సరస్వతి, ఎన్నికల సిబ్బంది, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# జ్యోతి నగర్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

**జిన్నారం జూన్ 25 సిరి న్యూస్**




బొల్లారం సర్కిల్ పరిధిలోని జ్యోతి నగర్ సమీపంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని పార్టీ సీనియర్ నాయకులు వి.చంద్రారెడ్డి, డివిజన్ పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డిల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమ పాలన కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి సంక్షేమ కార్యక్రమం పథకాన్ని పార్టీ కార్యకర్తలు బుజస్కందాలపై వేసుకొని లబ్ధిదారులకు చేరవేయాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తే గుర్తింపు లభిస్తుందన్నారు. పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించేందుకు కృషి చేసిన స్థానిక నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు గోపాలమ్మ, చంద్రయ్య, నరసింహరాజు, స్థానిక నాయకులు సంపత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు, యువజన నాయకులు అబ్దుల్ బషీర్, ఇమ్రాన్, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, దిననాద్, రాజారాం, శ్రీమన్నారాయణ, నరేందర్, శేఖర్, బంగారిగాళ్ల ప్రవీణ్, సురేష్, నవీన్, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# 'సర్' ను సద్వినియోగం చేసుకోవాలి

**మెదక్ ఆర్డీవో రమాదేవి.**

**మెదక్ జూన్,25(సిరి న్యూస్)**



ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) కార్యక్రమంలో భాగంగా బూత్ స్థాయి అధికారులు (బి ఎల్ ఓ లు) ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్ల గణన (ఎన్యూమరేషన్) ఫారమ్‌లను పంపిణీ చేస్తున్నట్లు మెదక్ ఆర్డీవో రమాదేవి తెలిపారు.బుధవారం మెదక్ మండలం ర్యాలమడుగు గ్రామంలో ఆర్డీవో రమాదేవి ఎన్యూమరేషన్ ఫారమ్‌లను పంపిణీ కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులు (బి ఎల్ ఓ లు) జూన్ 25 నుంచి జూలై 24 మధ్య ఇంటింటికీ తిరుగుతూ ఈ ఫారమ్‌లను పంపిణీ, పూరించడం మరియు సేకరించడం జరుగుతుందని వివరించారు.ఒకవేళ మీకు ఈ ఫారమ్ అందకపోతే, భారత ఎన్నికల సంఘం ద్వారా ఆన్‌లైన్‌లో కూడా సమర్పించుకోవచ్చని తెలిపారు.ఎస్ఐఆర్ సర్వే విజయవంతం కావడానికి ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, సంబంధిత బిఎల్వోలు తదితరులు వివిధ పార్టీలకు సంబంధించిన బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

# డ్రం సీడర్ ద్వారా వరి విత్తనం





- కూలీల ఖర్చు చాలా వరకు ఆదా చేయవచ్చన్న రైతు నరసింహులు

**వెల్దుర్తి, జూన్ 25,(సిరి న్యూస్):**

వెల్దుర్తి గ్రామంలో రైతు తోట నర్సింలు ఐదెకరాలలో వ్యవసాయ క్షేత్రంలో డ్రం సీడర్ ద్వారా వరి విత్తడం జరిగింది అని ఏఈఓ. మజీద్ అలీ తెలిపారువరి సాగులో డ్రమ్ సీడర్ (Drum Seeder) అనేది వరి నారుమడి అవసరం లేకుండా, మొలకెత్తిన వరి విత్తనాలను నేరుగా పొలంలో వరుసలుగా చల్లుకోవడానికి ఉపయోగించే ఒక ఆధునిక వ్యవసాయ పరికరం. దీని ద్వారా రైతులకు విత్తనాలు, కూలీల ఖర్చు భారీగా ఆదా అవ్వడమే కాక దిగుబడి పెరుగుతుంది అని రైతు నరసింహులు తెలిపారు. దీనికోసం ఎకరానికి 12 కిలోల నుంచి 16 కిలోల వరకు వడ్లు అవసరం ఉంటాయి. ఈ పద్ధతిలో ముందుగా వరి విత్తనాన్ని రెండు రోజులు నానబెట్టిన తర్వాత ముక్కు పలికిన వరి విత్తనాలను డ్రీమ్ సీడర్ లో ఉపయోగిస్తారు. ఈ పద్ధతి ద్వారా నారు పెంచడం, నారు పీకడం, నాట్లు వేయడం వంటి పనులకు అయ్యే కూలీల ఖర్చు 10వెయ్యిల రూపాయలు నుండి 12 వెయ్యిల రూపాయలు ఖర్చు ఆదా చేయవచ్చు అని వారు తెలిపారు. అలాగే మొక్కల మధ్య, వరుసల మధ్య సరైన దూరం ఉండటం వల్ల గాలి, వెలుతురు బాగా తగిలి పంట ఆరోగ్యంగా ఏపుగా పెరుగుతుంది అని మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ రైతులకు తెలిపారు. ఈ పద్ధతి ద్వారా అధిక దిగుబడి సమయం కూడా ఆదా అవుతుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి వ్యవసాయ విస్తరణ అధికారి మాజిద్ అలీ , రైతులు పాల్గొన్నారు.

# లక్ష్మయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం !!

**తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!**



**శివంపేట జూన్ 25 ( సిరి న్యూస్ )**

శివంపేట మండల కేంద్రంలోని పోతులగూడ గ్రామంలో చాకలి లక్ష్మయ్య అకస్మాత్తుగా మరణించారు ఆ విషయం స్థానికులు శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా దృష్టికి తీసుకు వెళ్లారు. తక్షణమే వారి కోరిక మేరకు తన సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా అందజేయించారు. ఈ కార్యక్రమంలో పాత్రల పెంట గౌడ్, పత్రాల ప్రశాంత్ గౌడ్, గద్ద శ్రీకాంత్, పచ్చల స్వామి చిన్న వెంకటేష్, చాపల రాజు, నర్సింలు,కిష్టయ్య గొల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరు సర్ లో ( SIR ) తప్పక పాల్గొనండి

**కొండాపూర్ జూన్ 25 (సిరి న్యూస్ )**

ప్రజలందరూ సర్ ప్రక్రియ లో తప్పని సరిగా పాల్గొనాలని తహషిల్దార్ అశోక్ తెలిపారు.గురువారం కొండాపూర్ మండలం గొల్లపల్లి గ్రామం లో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటు హక్కు అత్యంత విలువైనదని, తమ ఓటును కాపాడుకోవడానికి ప్రతీ ఒక్కరూ సర్ ప్రకియ లో పాల్గొనాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పి.ఏ.సి.ఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, బిఎల్ఓ అరుణ,బిఎల్ఏలు శంకర్, ప్రభు,పంచాయతీ కార్యదర్శి,నాయకులు బల్ రాజ్ గౌడ్, నాగిరెడ్డి,జంగారెడ్డి, శంకరయ్య, మొగులయ్య, శివ కుమార్,ప్రతాప్ రెడ్డి,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు..



## ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రతి సమస్య పరిష్కారానికి కృషి

### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు..




**కుత్బుల్లాపూర్ ప్రతినిధి, జూన్ 25,(సిరి న్యూస్) :**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని కార్యాలయంలో గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మహిళలు మరియు ఇతరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ ప్రాంతాల్లో నెలకొన్న పలు ప్రజా సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విన్నవించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ప్రజల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని, ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించనున్న శుభ కార్యక్రమాలకు హాజరు కావాలని పలువురు నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు ఎమ్మెల్సీ ని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రజలతో ఆప్యాయంగా ముచ్చటించిన ఆయన, వారి అభ్యర్థనలను స్వీకరించారు.

## కుత్బుల్లాపూర్ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ బీఎల్ ఏలకు ఐడెంటిటీ కార్డుల పంపిణీ



**కుత్బుల్లాపూర్ ప్రతినిధి, జూన్ 25, (సిరి న్యూస్):**
కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా, పార్టీ తరఫున సేవలందిస్తున్న బూత్ లెవల్ ఏజెంట్స్ (బీఎల్ఏలు)కు గురువారం ఐడెంటిటీ కార్డులను మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా కేఎం గౌరీష్ మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో బీఎల్ఏల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి, పార్టీ మరియు ప్రజల మధ్య వారధిగా పనిచేయాల్సిన బాధ్యత బీఎల్ఏలపై ఉందన్నారు. పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి, కాంగ్రెస్ పార్టీ విధానాలను విస్తృతంగా చేర్చాలని సూచించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఎల్ఏలు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యం, సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సేవలు:



**కుత్బుల్లాపూర్, జూన్ 25 (సిరి న్యూస్):**
చింతల్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఎల్వోసీ పత్రాల పంపిణీ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ ప్రత్యేకంగా పాల్గొన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్పకు చెందిన కె. సుజాతమ్మ భర్త కె. మాధవస్వామి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.1,10,000 విలువైన ఎల్వోసీ మంజూరు చేయించారు. గురువారం మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు బాధిత కుటుంబానికి ఆ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పేద ప్రజల ఆరోగ్య భద్రత, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే ప్రజానాయకుడు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అని కొనియాడారు. అవసరమైన సమయంలో ప్రజలకు అండగా నిలుస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరవేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, బాబు గౌడ్, నర్సింహా రెడ్డి, సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొన్న మంత్రి అడ్లూరి, ఎమ్మెల్యే సంజయ్

**హైదరాబాద్ బ్యూరో, జూన్ 25, (సిరి న్యూస్) :**
హైదరాబాద్ లోని జన్వాడ కే కాన్వెన్షన్ లో జరిగిన కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ కుమారుడి వివాహ వేడుకకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.

# డ్రగ్స్‌పై పోలీసుల వార్..

- డ్రగ్స్‌కు దూరంగా ఉండాలంటూ ఏసీపీ కిరణ్ కుమార్ హెచ్చరిక..
- విద్యార్థులతో ఘనంగా మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ..
- సింగరేణి హైస్కూల్‌లో పోలీసుల అవగాహన సదస్సు..
- డ్రగ్స్ సమాచారం ఉంటే 1908కు ఫిర్యాదు చేయాలని సూచన..

**మంచిర్యాల జిల్లా జూన్ 25 (సిరి న్యూస్)**




యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడడం, విద్యార్థుల్లో డ్రగ్స్ పట్ల అవగాహన పెంపొందించడం లక్ష్యంగా మందమర్రి పట్టణంలోని సింగరేణి కాలరీస్ ఎయిడెడ్ హైస్కూల్ (కళ్యాణిఖని)లో గురువారం భారీ మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన సదస్సు నిర్వహించారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ పోలీసు శాఖ ఈగల్ ఫోర్స్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి సహాయ పోలీసు కమిషనర్ కిరణ్ కుమార్, మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్యార్థులు తమ లక్ష్యాల సాధనపై దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థి దశలోనే ఉన్నత ఆశయాలను ఏర్పరుచుకుని క్రమశిక్షణతో చదువుకుంటే జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవచ్చన్నారు. తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టాలని, సరైన కెరీర్ ప్రణాళికతో విజయాలను అందుకోవాలని పిలుపునిచ్చారు.డ్రగ్స్ విక్రయం లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు లేదా మాదకద్రవ్యాల నిరోధక సహాయవాణి 1908కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బందితో కలిసి మాదకద్రవ్యాలకు నో చెప్పుదాం, జీవితానికి ఎస్ చెప్పుదాం అంటూ ప్రతిజ్ఞ చేయించారు. అలాగే డ్రగ్స్ వల్ల మానవ శరీరంపై కలిగే దుష్ప్రభావాలను వివరించే అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఉప నిరీక్షకుడు నరేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. సింగరేణి, కార్మెల్, లిటిల్ ఫ్లవర్, శ్రీచైతన్య, కృష్ణవేణి, మాంటిస్సోరి పాఠశాలలకు చెందిన పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరై డ్రగ్స్‌కు వ్యతిరేకంగా చైతన్య సందేశాన్ని సమాజానికి అందించారు..




# నాటు పడవల్లో మద్యం దందా..

- సరిహద్దు దాటుతున్న తెలంగాణ మద్యం..
- ప్రాణహితలో పడవలే అక్రమ రవాణా మార్గం..
- వైన్ షాపులో కొరత.. బయట భారీ విక్రయాలు..
- మద్యం దందాపై ప్రజల్లో ఆగ్రహం..

**మంచిర్యాల జిల్లా, జూన్ 25 (సిరి న్యూస్)**



మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలం కేంద్రంగా తెలంగాణ మద్యం అక్రమ రవాణా జోరుగా సాగుతోందన్న ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. మహారాష్ట్ర సరిహద్దుకు ఆనుకుని ఉన్న ప్రాంతం కావడంతో కొందరు అక్రమ వ్యాపారులు భారీ ఎత్తున మద్యాన్ని సరిహద్దులు దాటి తరలిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో ఈ దందా రోజురోజుకు విస్తరిస్తోందని విమర్శలు వినిపిస్తున్నాయి.మండల కేంద్రంలోని మద్యం విక్రయ కేంద్రం నుంచి పెద్ద మొత్తంలో మద్యాన్ని మహారాష్ట్రకు తరలిస్తున్నట్లు సమాచారం. రోడ్డు మార్గాలతో పాటు ప్రాణహిత నదిని ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో నాటు పడవలను వినియోగించి లక్షల రూపాయల విలువైన మద్యం అక్రమంగా రవాణా చేస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి..స్థానికంగా వినియోగదారులు కోరుకున్న బ్రాండ్లు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతుండగా, అదే మద్యం సరిహద్దు రాష్ట్రంలో అధిక ధరలకు విక్రయించబడుతోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ రవాణా కారణంగానే స్థానిక మార్కెట్లో కొరత ఏర్పడుతోందని చెబుతున్నారు. ఈ వ్యవహారం కొందరు అధికారుల అండదండలతోనే కొనసాగుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. అంతర్రాష్ట్ర మద్యం అక్రమ రవాణాపై ఉన్నతాధికారులు వెంటనే దృష్టి సారించి సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు..

# రైతు ఆశీర్వాద సభ జయప్రదానికి రైతులు పాటుపడాలి

- సర్ ప్రక్రియపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..
- సింగరేణి మండల కాంగ్రెస్ సన్నాహక సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో, జూన్ 25, (సిరి న్యూస్) :**
ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గంలోని సింగరేణి మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 30న చింతకాని మండలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



పాల్గొననున్న రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు. వైరా నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు..ఈ సభ వేదిక నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్నదాతలకు 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నారని పేర్కొన్నారు. రైతు శ్రేయస్సే ధ్యేయంగా పని చేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, సింగరేణి మండల రైతులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.. అదేవిధంగా ఓటర్ల జాబితా నమోదు, సవరణలు, మ్యాపింగ్ ప్రక్రియపై కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. బీహార్, పశ్చిమ బెంగాల్ తరహాలోనే తెలంగాణలోను స్పెషల్ ఇంటెన్సివ్ తరహాలోనే తెలంగాణలోను స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో ఓటు హక్కులకు ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో ఉండేలా క్షేత్ర స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంబాబు, పగడాల మంజూల, మేకల రాంమూర్తి, చంద్రప్రకాష్, ఐలయ్య, సర్పంచులు మేదరి టోనీ, వీసాల వెంకటేశ్వర్లు, రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల భూపోరాట బహిరంగసభ వాల్ పోస్టర్ విడుదల


- జులై 2న ఉప్పల్ బాగాయత్ వద్ద భూపోరాటం బహిరంగ సభ
- ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలి
- ఉద్యమకారుల భూపోరాటం బహిరంగ సభను విజయవంతం చేద్దాం

**దుబ్బాక ప్రతినిధి, జూన్ 25,(సిరి న్యూస్):**
తెలంగాణ కోసం ఉద్యమించి ప్రాణాలర్పించిన ఉద్యమకారులను ఆదుకుం టామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చాక పూర్తిగా విస్మరించిందని తెలంగాణ రక్షణసేన సిద్దిపేట జిల్లా ఇంఛార్జి కొట్టాల యాదగిరి ఆరోపించారు. గురువారం దుబ్బాక నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రక్షణసేన (టిఆర్ఎస్) వ్యవ స్థాపకులు, అధ్యక్షులు కల్వకుంట కవిత సారథ్యంలో ఉద్యమకారుల భూపోరాటం లక్ష్యంకై జులై 2న హైదరాబాద్ ఉప్పల్ బాగాయత్ వద్ద బహిరంగ సభను టీఆర్ఎస్ అధినేత్రి కవిత చేపడుతున్నారని తెలిపారు. అనంతరం నియోజకవర్గం ఇంచార్జ్ కామాజీ అనురాధ ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఉద్యమ కారుల భూ పోరాటం బహిరంగ సభ వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణసేన యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ కోసం ఉద్యమించి, ప్రాణాలర్పించిన వారిని ఆదుకుంటామని ఎన్నికల సమయంలో ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పూర్తిగా విస్మరించిందని, ఉద్యమకారుల సంక్షేమం కోసం కల్వకుంట్ల కవిత నేతృత్వంలో టీఆర్ఎస్ మరో పోరుబాట పట్టిందని తెలిపారు. జులై 2న ఉద్యమకారుల కోసం చేపట్టిన భూ పోరాటానికి జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున తెలంగాణ ఉద్యమకారులు, తెలంగాణ వాదులు తరలిరావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ కోసం ఉద్యమించిన వారికి 250 గజాల చొప్పున ఇంటి స్థలం, నెలనెలా పింఛన్, అమరుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. గత జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన ఇందుకు సంబంధించిన ప్రకటన సీఎం నోటి నుంచి వస్తుందేమోనని ఎదురు చూశామని, ఆ ప్రస్తావనే లేకుండా రేవంత్ రెడ్డి ఉద్యమకారులను అవమానించారని ఆరోపించారు. అందుకే తెలంగాణ రక్షణ సేన ఉద్యమకారుల కోసం భూపోరాటాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఇప్పటికే కరీంనగర్ జిల్లాలో మాన కొండూరులో ఉద్యమకారులకు భూమి ఇప్పించామని తెలిపారు. జులై 2న ఉప్పల్ భగాయత్ లో చేపట్టనున్న భూ పోరాటం ద్వారా ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని ఉద్యమకారులకు పంచుతామని ప్రకటించారు. టీఆర్ఎస్ చీఫ్ కవితమ్మ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంటామని స్పష్టం చేశారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తెలంగాణ ఉద్యమ కారులంతా తరలి రావాలని, మరో మిలియన్ మార్చ్ ను తలిపించేలా గర్జించాలని పిలుపునిచ్చారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణ ఉద్యమ కారులను స్వాతంత్ర్య సమర యోధుల కింద గుర్తించి గౌరవిస్తామని చెప్పారు. ప్రతి అమరవీరుల కుటుంబానికి రూ.1 కోటి చొప్పున పరిహారం ఇస్తామని ఇప్పటికే కవితమ్మ ప్రకటించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా దుబ్బాక ఇంచార్జి కామోజీ అనురాధ, నాయకులు తొగుట అనిల్, ఉమ్మడి మెదక్ జిల్లా కో ఆర్డినేటర్ వేముల భవాని, ప్రజాపతి శివశంకర్, డి కవిత సంగారెడ్డి, దాసారం ప్రవీణ్, రాజమౌళి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్-ఐర్లాండ్ టీ20 మ్యాచ్ సమయాల్లో మార్పు




**బెల్‌ఫాస్ట్, జూన్ 25 :** భారత్-ఐర్లాండ్ మధ్య జరగనున్న రెండు టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల ప్రారంభ సమయాల్లో మార్పు చేసినట్లు క్రికెట్ ఐర్లాండ్ ప్రకటించింది. తొలుత సాయంత్రం 7 గంటలకు ప్రారంభం కావాల్సిన మ్యాచ్‌లు ఇప్పుడు సాయంత్రం 6 గంటలకే ప్రారంభం కానున్నాయి. జూన్ 28న జరగనున్న రెండో టీ20 మ్యాచ్ సమయం, అదే రోజు మహిళల ప్రపంచకప్‌లో భారత్--ఆస్ట్రేలియా మ్యాచ్‌తో కలిసిపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రసార భాగస్వాములతో చర్చల అనంతరం మ్యాచ్ సమయాన్ని ముందుకు మార్చినట్లు అధికారులు వెల్లడించారు. ఈ రెండు మ్యాచ్‌లు బెల్‌ఫాస్ట్‌లోని సివిల్ సర్వీస్ క్రికెట్ క్లబ్ వేదికగా జూన్ 26, 28 తేదీల్లో జరగనున్నాయి. ఈ సిరీస్ ద్వారా శ్రేయస్ అయ్యర్ భారత టీ20 జట్టుకు కొత్త కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించనుండగా, ఐర్లాండ్ జట్టుకు లోర్కన్ టక్కర్ నాయకత్వం వహించనున్నారు. మ్యాచ్ సమయ మార్పుతో అభిమానులకు రెండు కీలక క్రికెట్ మ్యాచ్‌లను సజావుగా వీక్షించే అవకాశం లభించనుంది.



# భారత క్రికెట్ చరిత్రను మార్చిన రోజు

**లండన్, జూన్ 25 :** భారత క్రికెట్ దిశను పూర్తిగా మార్చేసిన చారిత్రాత్మక రోజు జూన్ 25. 1983లో ఇదే రోజున కపిల్ దేవ్ నేతృత్వంలోని టీమిండియా ప్రపంచ క్రికెట్‌ను ఏలుతున్న వెస్టిండీస్‌ను ఓడించి తొలి వన్డే ప్రపంచకప్‌ను గెలుచుకుంది. లార్డ్స్ మైదానంలో జరిగిన ఆ ఫైనల్ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్, వెస్టిండీస్ పేస్ దాడిని ఎదుర్కోలేక 60 ఓవర్లలో 183 పరుగులకే ఆలౌట్ అయింది. తక్కువ స్కోరు అయినప్పటికీ భారత బౌలర్లు అద్భుత ప్రదర్శన చేసి విండీస్ జట్టును 140 పరుగులకే కుప్పకూల్చారు. దీంతో భారత్ 43 పరుగుల తేడాతో చారిత్రాత్మక విజయాన్ని అందుకుంది. ఈ మ్యాచ్‌లో కీలక మలుపుగా నిలిచింది వివ్ రిచర్డ్స్ ఇచ్చిన క్యాచ్. కెప్టెన్ కపిల్ దేవ్ వెనక్కి పరుగెత్తుతూ తీసిన ఆ అద్భుత క్యాచ్ మ్యాచ్ గమనాన్నే మార్చేసింది. ఆ వికెట్ తర్వాత వెస్టిండీస్ పతనం ప్రారంభమై చివరకు ఓటమికి దారితీసింది. ఈ విజయంతో భారత్‌లో క్రికెట్ కేవలం ఆటగా కాకుండా ఒక భావోద్వేగంగా మారిందని విశ్లేషకులు చెబుతున్నారు. తరువాతి తరంలో సచిన్ టెండూల్కర్ వంటి దిగ్గజాల ఎదుగుదలకు ఈ విజయం స్ఫూర్తిగా నిలిచింది. అంతేకాకుండా భారత క్రికెట్ బోర్డు ప్రపంచ స్థాయిలో శక్తివంతమైన సంస్థగా ఎదగడానికి ఈ రోజు పునాది వేసినట్టుగా భావిస్తారు.

# కోహ్లీ వన్8 షూస్‌కు భారీ స్పందన

## 24 గంటల్లోనే లక్షన్నర జతలు అమ్మకం



**ముంబై, జూన్ 25 :** టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ మరోసారి తన బ్రాండ్ విలువతో వార్తల్లో నిలిచాడు. ఆయన ప్రారంభించిన 'వన్8' గ్లోబల్ షూ బ్రాండ్ లాంచ్ అయిన కేవలం 24 గంటల్లోనే లక్షన్నర జతలు అమ్ముడై సరికొత్త రికార్డు సృష్టించాయి. ఈ అమ్మకాలతో ఒక్కరోజులోనే రూ.138 కోట్లకు పైగా ఆదాయం వచ్చినట్లు మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. క్రీడా రంగంలో మాత్రమే కాకుండా వ్యాపార ప్రపంచంలోనూ కోహ్లీకి ఉన్న క్రేజ్ ఈ ఫలితాలతో స్పష్టమవుతోందని నిపుణులు చెబుతున్నారు. ఈ షూస్ ధరను కోహ్లీ టెస్ట్ క్రికెట్‌లో సాధించిన 9,230 పరుగులకు గుర్తుగా రూ.9,230గా నిర్ణయించడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. ప్రీ-బుకింగ్ ఆధారంగా మాత్రమే అమ్మకాలు జరగడంతో అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది. లాంచ్ ఈవెంట్‌లో పాల్గొనడానికి కూడా ప్రత్యేకంగా ప్రీ-బుక్ చేసిన కొనుగోలుదారులకే అవకాశం కల్పించారు. అయినప్పటికీ అభిమానుల నుంచి ఊహించని స్థాయిలో స్పందన లభించడం గమనార్హం. ఈ విజయంతో కోహ్లీ కేవలం క్రికెటర్‌గా మాత్రమే కాకుండా, గ్లోబల్ స్పోర్ట్స్ బ్రాండ్ ఐకాన్‌గా తన స్థానాన్ని మరింత బలపర్చుకున్నారని మార్కెట్ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# ఇంగ్లండ్ వన్డే సిరీస్ జట్టుపై మంజ్రేకర్ విమర్శలు

## జైస్వాల్ పక్కన పెట్టడంపై చర్చ




**ముంబై, జూన్ 25 :** ఇంగ్లండ్‌తో జరగనున్న వన్డే సిరీస్ కోసం భారత జట్టును ప్రకటించిన నేపథ్యంలో సెలక్షన్ నిర్ణయాలపై మాజీ క్రికెటర్, వ్యాఖ్యాత సంజయ్ మంజ్రేకర్ తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యంగా ఫామ్‌లో ఉన్న యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను జట్టులోకి తీసుకోకపోవడాన్ని ఆయన ప్రశ్నించారు. మంజ్రేకర్ మాట్లాడుతూ, జైస్వాల్ తన చివరి మూడు వన్డేల్లో అద్భుత ప్రదర్శన చేసినప్పటికీ అతనికి అవకాశం ఇవ్వకపోవడం కఠినమైన నిర్ణయమని అభిప్రాయపడ్డారు. "అలాంటి ఫామ్‌లో ఉన్న ఆటగాడిని పక్కనపెట్టడం అన్యాయం" అని ఆయన వ్యాఖ్యానించారు. అదే సమయంలో కెప్టెన్ రోహిత్ శర్మ ఎంపికపై కూడా ఆయన పరోక్ష వ్యాఖ్యలు చేశారు. స్టార్ ఆటగాళ్ల ప్రాధాన్యత ఆధారంగా కాకుండా, పూర్తిగా ప్రదర్శన ఆధారంగానే జట్టు ఎంపిక జరగాలని అన్నారు. భారత క్రికెట్‌లో పెద్ద పేర్ల ప్రభావం ఎక్కువగా ఉండటంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. "సెలక్షన్ అనేది వ్యక్తుల కోసం కాకుండా భారత క్రికెట్ భవిష్యత్తు కోసం ఉండాలి" అని మంజ్రేకర్ స్పష్టం చేశారు. రాబోయే ప్రపంచకప్ ప్రణాళికల్లో రోహిత్ పాత్రపై కూడా స్పష్టత అవసరమని సూచించారు. ఇదే సమయంలో యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ భవిష్యత్తులో మరింత మెరుగైన ప్రదర్శన ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు.



# మూడేళ్ల తర్వాత బ్రెజిల్ జెర్సీలో నెయ్‌మార్ పునరాగమనం..

**మియామి, జూన్ 25 :** ఫుట్‌బాల్ ప్రపంచం ఆసక్తిగా ఎదురుచూసిన క్షణం చివరకు సాకారమైంది. బ్రెజిల్ స్టార్ ఆటగాడు నెయ్‌మార్ దాదాపు మూడేళ్ల (981 రోజులు) విరామం తర్వాత జాతీయ జట్టు జెర్సీని తిరిగి ధరించాడు. ఫిఫా ప్రపంచకప్ 2026 గ్రూప్-సి మ్యాచ్‌లో స్కాట్లాండ్‌తో జరిగిన పోరులో నెయ్‌మార్ 76వ నిమిషంలో సబ్‌స్టిట్యూట్‌గా మైదానంలోకి అడుగుపెట్టాడు. అతను వార్మప్ చేస్తున్న క్షణాల నుంచే స్టేడియంలో అభిమానులు కరతాళ ధ్వనులతో ఉత్సాహం వ్యక్తం చేశారు. 2023 అక్టోబర్‌లో ఉరుగ్వేతో జరిగిన మ్యాచ్‌లో తీవ్రమైన మోకాలి గాయంతో అతను ఆటకు దూరమయ్యాడు. శస్త్రచికిత్స తర్వాత దీర్ఘకాలం విశ్రాంతి తీసుకున్న నెయ్‌మార్, 34 ఏళ్ల వయసులో తిరిగి ఫిట్‌నెస్ సాధించి జట్టులోకి రావడం ప్రత్యేకంగా నిలిచింది. మ్యాచ్ అనంతరం భావోద్వేగానికి లోనైన నెయ్‌మార్ మాట్లాడుతూ, "మూడేళ్ల తర్వాత మళ్లీ జాతీయ జెర్సీ ధరించడం మాటల్లో చెప్పలేని ఆనందం" అని తెలిపాడు. ఆటకు దూరంగా ఉన్న కాలం తనకు మానసికంగా ఎంతో కష్టంగా గడిచిందని ఆయన చెప్పాడు. ఈ మ్యాచ్‌లో బ్రెజిల్ 3-0 తేడాతో ఘన విజయం సాధించగా, వినిసియస్ జూనియర్ రెండు గోల్స్‌తో మెరిశాడు. నెయ్‌మార్ రాక జట్టుకు మరింత ఆత్మవిశ్వాసం ఇచ్చిందని సహచర ఆటగాళ్లు అభిప్రాయపడ్డారు.





# అభిషేక్ పోరెల్‌పై పెళ్లి పేరుతో మోసం ఆరోపణలు..

కోల్‌కతా, జూన్ 25 : ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటర్ అభిషేక్ పోరెల్ చుట్టూ వివాదం చోటుచేసుకుంది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడంటూ ఓ యువతి చేసిన ఆరోపణలు ప్రస్తుతం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లా మొగ్రా పోలీస్ స్టేషన్‌లో బాధితురాలు తన తల్లితో కలిసి వెళ్లి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. తనతో గత మూడేళ్లుగా సంబంధంలో ఉన్న అభిషేక్ పోరెల్, పెళ్లి చేస్తానని నమ్మించి తర్వాత దూరమయ్యాడని ఆమె ఆరోపించింది. అంతేకాక తనపై దాడి చేశాడని కూడా ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇక ఈ ఆరోపణలను అభిషేక్ పోరెల్ తీవ్రంగా ఖండించాడు. తన క్రికెట్ కెరీర్‌లో మంచి ఫామ్‌లో ఉన్న సమయంలో కావాలనే తన పేరును వివాదాల్లోకి లాగుతున్నారని ఆయన స్పందించినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ వ్యవహారం చట్టపరమైన విచారణ దశలో ఉంది.



# న్యూజిలాండ్‌కు ఎదురుదెబ్బ

నాటింగ్‌హామ్, జూన్ 25: ఇంగ్లండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో నిర్ణయాత్మక మూడో మ్యాచ్‌కు ముందు న్యూజిలాండ్ జట్టుకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. కీలక ఆటగాళ్లు మ్యాట్ హెన్రీ, గ్లెన్ ఫిలిప్స్ గాయాల కారణంగా చివరి టెస్టుకు దూరమయ్యారు. కెన్నింగ్‌టన్ ఓవల్‌లో జరిగిన రెండో టెస్టులో న్యూజిలాండ్ విజయంలో వీరిద్దరూ కీలక పాత్ర పోషించారు. గ్లెన్ ఫిలిప్స్ తొలి ఇన్నింగ్స్‌లో శతకం సాధించగా, మ్యాట్ హెన్రీ రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 11 వికెట్లు తీసి ఇంగ్లండ్ బ్యాటింగ్‌ను కుదేలు చేశాడు. న్యూజిలాండ్ క్రికెట్ తెలిపిన వివరాల ప్రకారం, హెన్రీ ఎడమ కాలి పిక్క కండరంలో స్వల్ప చీలికకు గురయ్యాడు. అతడు కోలుకోవడానికి రెండు నుంచి నాలుగు వారాల సమయం పట్టే అవకాశం ఉంది. మరోవైపు పక్కటెముకల నొప్పితో బాధపడుతున్న గ్లెన్ ఫిలిప్స్ కూడా మూడో టెస్టుకు అందుబాటులో ఉండడని జట్టు యాజమాన్యం వెల్లడించింది. ఇప్పటికే సిరీస్‌ను సమం చేసిన న్యూజిలాండ్, మూడో టెస్టులో గెలిచి సిరీస్‌ను సొంతం చేసుకోవాలని భావిస్తున్న సమయంలో ఈ ఇద్దరు ఆటగాళ్లు దూరం కావడం జట్టుకు పెద్ద లోటుగా మారింది. వీరి స్థానాల్లో బెన్ సియర్స్, మిచెల్ శాంట్నర్‌లను జట్టులోకి ఎంపిక చేశారు.




# 'ఎన్బీకే112' షురూ

**అమరావతి, జూన్ 25:** నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా, దర్శకుడు కొరటాల శివ తెరకెక్కిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'ఎన్బీకే112' పూజా కార్యక్రమాలతో అమరావతిలో ఘనంగా ప్రారంభమైంది. నవ్యాంధ్ర రాజధానిలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరై తొలి సన్నివేశానికి క్లాప్ కొట్టారు. బాలకృష్ణ చిన్న కుమార్తె తేజస్విని కెమెరా స్విచ్ ఆన్ చేయగా, అనంతరం బాలకృష్ణ తన సినిమా డైలాగ్‌తో అభిమానులను అలరించారు. కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్, నిర్మాత సురేశ్ బాబు సహా సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ అమరావతి ప్రస్తుతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని అన్నారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో చలనచిత్ర పరిశ్రమను విస్తరించాలనే ఉద్దేశంతో ఈ సినిమా ప్రారంభోత్సవాన్ని అమరావతిలో నిర్వహించినట్లు తెలిపారు. ఎన్టీఆర్, ఏఎన్నార్ పుట్టిన ఈ నేలపై సినీ రంగాన్ని మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో అనేక అందమైన చిత్రీకరణ ప్రదేశాలు ఉన్నాయని, అందరి సహకారంతో పరిశ్రమను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ తాను ఇప్పటి వరకు సినిమా షూటింగ్‌లు, ప్రదర్శనలకు మాత్రమే వెళ్లానని, తొలిసారిగా ఓ సినిమా ప్రారంభోత్సవానికి హాజరై క్లాప్ కొట్టానని అన్నారు. తన ముద్దుల మామయ్య బాలకృష్ణ చిత్రానికి క్లాప్ కొట్టడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. బాలకృష్ణ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో సినీ పరిశ్రమను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తామని చెప్పారు. అమరావతి పవిత్ర భూమి అని, భవిష్యత్తులో మరిన్ని సినిమాలు ఇక్కడే ప్రారంభం కావాలని ఆకాంక్షించారు. సమాచారం ప్రకారం ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ఆగస్టులో ప్రారంభం కానుండగా, 2027 వేసవిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్ర బృందం ప్రణాళిక రూపొందిస్తోంది. బాలకృష్ణ–కొరటాల శివ కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రంపై ఇప్పటికే సినీ అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# 'ఇడుపు కాయితం' ప్రారంభం





విభిన్న కథలను ఎంచుకుంటూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న నటుడు ప్రియదర్శి ప్రధాన పాత్రలో, జానపద గాయని నాగదుర్గ హీరోయిన్‌గా నటిస్తున్న 'ఇడుపు కాయితం' చిత్రం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. తెలంగాణ వాడుక భాషలో 'ఇడుపు కాయితం' అంటే 'విడాకుల పత్రం' అనే అర్థం. వంశీరెడ్డి దొండపాటి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని సుకుమార్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ప్రముఖ దర్శకుడు లోకేశ్ కనగరాజ్ విడుదల చేశారు. సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమంలో నిర్మాత బన్నీవాసు మాట్లాడుతూ మంచి కథకు ప్రాంతీయ హద్దులు ఉండవని మరోసారి ఈ చిత్రం నిరూపిస్తుందని అన్నారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకునే కథ అని, తెలుగు సినిమా అయినప్పటికీ ఇతర రాష్ట్రాల ప్రేక్షకులను సైతం మెప్పించే అంశాలు ఇందులో ఉన్నాయని తెలిపారు. ప్రతి కుటుంబంలో కనిపించే ఓ సాధారణ సమస్యను ప్రధానాంశంగా తీసుకుని ఈ కథను రూపొందించామని బన్నీవాసు చెప్పారు. పెళ్లైన ప్రతి ఒక్కరూ ఈ చిత్రంలోని భావోద్వేగాలకు అనుసంధానం అవుతారని అన్నారు. కుటుంబ సంబంధాలు, అత్తా కోడళ్ల మధ్య బంధాలను హృద్యంగా చూపించే కథగా ఈ చిత్రం నిలుస్తుందని పేర్కొన్నారు. హీరోయిన్ పాత్ర కోసం నాగదుర్గను సంప్రదించినప్పుడు ఆమె తనకు 15 షరతులు పెట్టిందని బన్నీవాసు వెల్లడించారు. ఆ షరతులు విన్న తర్వాత ఒక తెలుగు అమ్మాయి తన కెరీర్, పాత్రల ఎంపిక విషయంలో ఎంత స్పష్టతతో ఉంటుందో అర్థమైందని చెప్పారు. ఇప్పటికే జానపద గీతాలతో మంచి గుర్తింపు సంపాదించుకున్న నాగదుర్గ ఈ చిత్రంతో వెండితెరకు పరిచయం కానుంది. సుకుమార్ రైటింగ్స్ బ్యానర్ నుంచి వచ్చిన చిత్రాలు ప్రత్యేక గుర్తింపు పొందాయని, 'ఇడుపు కాయితం' కూడా అదే స్థాయిలో ప్రేక్షకుల ఆదరణ పొందే చిత్రంగా నిలుస్తుందని నిర్మాత తబిత సుకుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. కుటుంబ బంధాలు, భావోద్వేగాలతో కూడిన ఈ చిత్రం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందిస్తుందని చిత్ర బృందం తెలిపింది.

# వెండితెరపైకి వస్తోన్న మిర్జాపూర్




అత్యంత ప్రజాదరణ పొందిన క్రైమ్ డ్రామా వెబ్ సిరీస్ 'మిర్జాపూర్' ఇప్పుడు వెండితెరపై అలరించడానికి సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో మూడు సీజన్ల పాటు ఓటీటీ ప్రేక్షకులను అలరించిన ఈ సిరీస్, ఇప్పుడు 'మిర్జాపూర్: ది మూవీ' పేరుతో భారీ ఫీచర్ ఫిల్మ్‌గా రాబోతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సినిమాకు సంబంధించిన అధికారిక టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్‌లో పంకజ్ త్రిపాఠి కాలీన్ భయ్యాగా, అలీ ఫజల్ గుడ్డూ భయ్యాగా, దివ్యేందు మున్నా భయ్యాగా తమ ఐకానిక్ పాత్రల్లో మళ్లీ కనిపించి అభిమానులను అలరించారు. మరోవైపు ఈ చిత్రంలో రవి కిషన్, పంచాయత్ ఫేవ్ జితేంద్ర కుమార్ కీల పాత్రల్లో ఎంట్రీ ఇస్తు మరింత ఆసక్తి పెంచుతున్నారు. రెండ నిమిషాల కంటే ఎక్కు నిడివి ఉన్న ఈ టీజర్ పా జ్ఞాపకాలను గుర్తు చేస్తూ మరింత భారీ యాక్ష మరియు పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో సాగింది. ఈ సారి కేవలం మిర్జాపూర్ గ్ద కోసమే కాకుండా అధికారం కోసం కూడా యుద్ధం జరగబోతోంద టీజర్‌తో స్పష్టమవుతుంది. ఈ చిత్రం సెప్టెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. కేవలం హిందీలోనే కాకుండ ఇతర భాషలో కూడా థియేటర్లలో విడుదలరాబోతున్నట్లు తెలుస్తుంది.

# లోకేష్ సినిమాలో కొత్త లుక్‌లో బన్నీ




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, దర్శకుడు లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అధికారిక ప్రకటన వెలువడినప్పటి నుంచే ఈ ప్రాజెక్ట్ సినీ వర్గాలు, అభిమానుల్లో చర్చనీయాంశంగా మారింది. తాజాగా ఈ సినిమాకు సంబంధించి మరో ఆసక్తికర వార్త సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ప్రస్తుతం అల్లు అర్జున్ దర్శకుడు అట్లీతో కలిసి 'రాకా' చిత్రంలో నటిస్తున్నాడు. భారీ వ్యయంతో, అత్యాధునిక సాంకేతికతతో రూపొందుతున్న ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. అయితే ఆ చిత్రంలో కనిపించే లుక్‌కు పూర్తిగా భిన్నంగా లోకేష్ కనగరాజ్ సినిమాలో కనిపించేందుకు అల్లు అర్జున్ సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. లోకేష్ కనగరాజ్ తన చిత్రాల్లో హీరోలను కొత్త కోణంలో చూపించడంలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. ఈ నేపథ్యంలో అల్లు అర్జున్‌ను కూడా ఇప్పటివరకు ఎప్పుడూ కనిపించని విధంగా తెరపై ఆవిష్కరించేందుకు ఆయన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది.

## 'రాకా' తర్వాత పూర్తి దృష్టి

'రాకా' చిత్రం పనులు పూర్తైన వెంటనే లోకేష్ కనగరాజ్ సినిమా కోసం అల్లు అర్జున్ తన రూపురేఖల్లో మార్పులు చేసుకోనున్నట్లు సమాచారం పాత్రకు అనుగుణంగా ప్రత్యేక మేకోవర్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నాడ వార్త అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచుతోంది. అల్లు అర్జున్–లోకే కనగరాజ్ కలయికలో సినిమా వస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై దేశవ్యాప్తంగా సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. యాక్షన్, భావోద్వేగాలు లోకేష్ ప్రత్యేక శైలితో రూపొందనున్న ఈ చిత్రం భవిష్యత్తులో అత్యంత ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులలో ఒకటిగా నిలుస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి



# అందాల నిధిని వరించని అదృష్టం

అందాల భామ నిధి అగర్వాల్ చివరి చిత్రం రాజాసాబ్. ఈ సినిమా వచ్చి దాదాపు ఆరు నెలలు గడిచినా ఇప్పటి దాకా మరో కొత్త ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించలేదు. హరిహర వీరమల్లు, రాజా సాబ్ తర్వాత పెద్ద పెద్ద ఆఫర్లు వస్తాయని ఆశించిన నిధికి అదృష్టం కలిసి రావడం లేదు. ఆ రెండు చిత్రాలు డిజాస్టర్ కావడంతో అవకాశాలు ఏమో కానీ అమెను పలకరించిన దర్శకనిర్మాతలే లేరు. ఇక లాభం లేదనుకున్న నిధి ప్రస్తుతంబ్రాండ్ ఎండార్స్‌మెంట్స్, కమర్షియల్ ప్రదర్శనలపై దృష్టి పెట్టారు. ఇవే ఆమెకు స్థిరమైన ఆదాయ వనరుగా ఉన్నాయని సమాచారం. నెలకు రూ 5 లక్షలు ఖర్చు నటి జీవితంలో నెలకు వచ్చే ఖర్చుల గురించి ఒక ఇంటర్వ్యూలో నిధి అగర్వాల్ వివరించారు. కనీసం నెలకు రూ 5 లక్షలు ఖర్చవుతాయని తెలిపారు. ఈ ఖర్చులో ప్రయాణం, వసతి, ఫిట్‌నెస్, ఆహారం, మొత్తం జీవనశైలిని నిర్వహించడానికి అయ్యే వ్యయాలు ఉంటాయని చెప్పారు. ఇవి కాకుండా, వ్యక్తిగత సిబ్బందిపై అయ్యే ఖర్చులు అదనంగా ఉంటాయని ఆమె స్పష్టం చేశారు. ఒక సెలబ్రిటీగా కనిపించడానికి అవసరమైన ప్రతిదానిపై నిరంతరం ఖర్చు చేయాల్సి వస్తుందని తెలిపారు. బయటకు కనిపించే గ్లామర్ వెనుక ఉన్న వాస్తవాలు ఇవేనని ఆమె అభిప్రాయాన్ని వెల్లడించారు. ఖర్చులు మాత్రం సమానంగా సినీ రంగంలో హీరోలకు ఎక్కువ పారితోషికం లభిస్తుందని, కానీ హీరోయిన్లకు తక్కువే వస్తుందని కూడా ఆమె వెల్లడించారు. అయినప్పటికీ, ఖర్చులు మాత్రం సమానంగానే ఉంటాయని ఆమె పేర్కొన్నారు. నటీమణులు తమ రూపం, ఫిట్‌నెస్, ఇమేజ్‌ను నిలబెట్టుకోవడానికి నిరంతరం పెట్టుబడి పెట్టాల్సి వస్తుందని చెప్పారు. మొత్తంగా, నిధి అగర్వాల్ చేసిన ఈ వ్యాఖ్యలు సినీ రంగంలో నటీమణులు ఎదుర్కొనే ఆర్థిక ఒత్తిడిని ప్రతిబింబిస్తున్నాయి. స్థిరమైన ఆదాయం లేకపోయినా, ఖర్చులు మాత్రం నిరంతరం ఉండటం ఒక పెద్ద సవాల్‌గా మారుతుందని ఆమె మాటలు సూచిస్తున్నాయి.

The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY editor BADHE JAYASHREE.